ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	556.60 (224.5548)	63,789	1,650
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	641.48 (3.52)	-	167.79
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	153.541 (18.7319)	-	5,000

చికెన్ ధరలు | లైవ్ : రూ.125 | డ్రెస్ : రూ.190 | స్కిన్‌లెస్ : రూ.210



ఆయకట్టుకు.. నీరిచ్చేదెప్పుడు?

- ఇప్పటికే నారుమళ్లు సిద్ధం చేసుకున్న రైతులు
- సాగర్ నీటి కేటాయింపులపై నిర్ణయం తీసుకోని కేఆర్ఎంబీ
- త్వరగా నీటిని విడుదల చేయాలని కోరుతున్న ఆయకట్టు రైతులు

నాగార్జునసాగర్, ఏఎమ్మార్పీ ఆయకట్టుకు నీటివిడుదల కోసం నల్లగొండ, సూర్యాపేట జిల్లాల రైతాంగం ఎదురుచూస్తోంది. వానాకాలం మొదలై 45 రోజులు గడిచిపోతుండగా, సరైన వర్షాలు లేకపోవడంతో మెట్టపంటలు నీరులేక ఎండిపోతున్నాయి. కృష్ణా నదికి వరద రాక ప్రారంభం కాగా, సాగర్, ఏఎమ్మార్పీ ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల చేస్తే పంటల సాగుకు ఢోకాలేదనే ఆనందంలో ఆయకట్టు రైతులు ఉన్నారు. అయితే నీటి విడుదలపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోకపోవడంపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)

సాగర్ ప్రాజెక్టులో ఇప్పటికే 556 అడుగుల మట్టానికి నీరు చేరగా, 312 టీఎంసీల పూర్తిస్థాయి నిల్వ సామర్థ్యానికి 225 టీఎంసీల నీరు ఉంది. వరద కొనసాగుతూనే ఉన్నందున సాగర్, ఏఎమ్మార్పీ ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తే పంటల సాగు మొదలవుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ విషయమై కేఆర్ఎంబీ, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

కేఆర్ఎంబీ నీటి కేటాయింపులు పూర్తయితేనే..

నాగార్జునసాగర్ ఉమ్మడి ప్రాజెక్టు కావడంతో ఇక్కడ నదీజలాలను రెండు కాల్వల ద్వారా రెండు రాష్ట్రాల అవసరాలను, ఉన్న నీటిని పరిగణనలోకి తీసుకొని సీజన్‌లో ఎన్ని టీఎంసీలు అనే అంశాన్ని కేఆర్ఎంబీ (కృష్ణానదీ యాజమాన్యబోర్డు) కేటాయిస్తుంది. ఏటా ఆగస్టు మొదటివారం నుంచి ఆయకట్టుకు నీటివిడుదల చేస్తుండడంతో ఈ ఏడాది ప్రాజెక్టుకు ముందస్తుగా నీరొస్తున్నా, అధికారులు నీటి విడుదలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కేఆర్ఎంబీ సైతం నీటి కేటాయింపులపై ఈ వారంలో నిర్ణయం తీసుకుంటే, దానికి అనుగుణంగా కాల్వలకు నీరిచ్చే తేదీలను రాష్ట్ర నీటిపారుదలశాఖ ఖరారు చేస్తుంది. అయితే ఈసారి ముందస్తుగానే నీటిని విడుదల చేయాలని కోరుతున్న రైతాంగం, నీటివిడుదలకు కేఆర్ఎంబీపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని డిమాండ్ చేస్తోంది. హైదరాబాద్ తాగునీటి అవసరాలకు కేటాయించే నీటితో పాటు, నాగార్జునసాగర్ ఎడమ కాల్వ కింద ఆయకట్టుకు, అదే విధంగా ఏఎమ్మార్పీ ఆయకట్టుకు ఇతర ఎత్తిపోతల పథకాలకు నీటి అవసరాలను పరిగణ నలోకి తీసుకొని ఆ మేరకు తెలంగాణకు నీటి కేటాయింపులు ఉంటాయని అధికారులు చెబుతున్నారు.

భూగర్భజలాలకు ఉపయుక్తం..

నాగార్జునసాగర్ ఎడమకాల్వకు, అదేవిధంగా సాగర్ బ్యాక్ వాటర్ ఆధారిత ఏఎమ్మార్పీ కాల్వలకు నీటిని విడుదల చేస్తే ఆయకట్టులోని నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లోని సుమారు 5లక్షల ఎకరాలకు, అదేవిధంగా ఏఎమ్మార్పీ కింద సాగయ్యే నల్లగొండ జిల్లాలోని 2.20లక్షల ఎకరాల సాగునీటి భరోసా లభిస్తుంది. అదేవిధంగా ఏఎమ్మార్పీ

- మిగతా 8వ పేజీలో...

ముందుకు సాగదాయె!

- వానాకాలం పంటలకు ప్రతికూలం
- ఎండిపోతున్న వరి నారుమళ్లు



మిర్యాలగూడ మండలం గూడూరులో ఎరువు వాడినా గడ్డిలా వాడిపోతున్న వరి నారు

మిర్యాలగూడ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): వానాకాలం పంటలకు ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యాయి. మబ్బుల చాటున వరుణుడు వర్షించకపోవడంతో రైతులు దిగాలుపడుతున్నారు. వరి విత్తనాలు మొలకెత్తకుండా కుళ్లిపోతుండగా, మొలిచిన నారు ఎండకు ఎండి గడ్డిలా మారుతోంది. బోరు బావుల కింద నాటిన వరి పైర్లలో ఎదుగుదల లేక కొసలు ఎర్రబారి పచ్చబడి ఎండిపోతున్నాయి. ఇప్పటికే ఆయకట్టులో సుమారు 1.50లక్షల ఎకరాల్లో రైతులు వరి నార్లు పోయగా, వాటిలో 80శాతానికిపైగా ఎండి నాటుకు పనికి రాకుండా పోతున్నాయి. ఉష్ణోగ్రతలు 36 నుంచి 38 డిగ్రీల వరకు నమోదవుతూ ఎండాకాలాన్ని తలపిస్తుండగా, మొక్క ఎదుగుదల లేకుండా పోయింది. మరోవైపు భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతుండటంతో బోర్లు ఆగి ఆగి పోస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లక్ష ఎకరాల్లో ఎండిన నార్లు...

వానాకాలంలో జిల్లా వ్యాప్తంగా సుమారు 5.30 లక్షల ఎకరాల్లో వరి సాగుకు రైతులు సిద్ధమవగా, నీటి వసతి ఉన్న రైతులు సుమారు 1.50లక్షల ఎకరాల్లో నారుమడులు పోశారు. సాగర్ ఎడమకాల్వ పరిధిలోని నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో బోరుబావుల కింద రైతులు నారుపోశారు. 10 కిలోల విత్తన బ్యాగును రూ.750 నుంచి రూ.1,000 వరకు కొనుగోలు చేసి రెండు ఎకరాలకు మూడు సంచుల చొప్పున విత్తనాలు చల్లారు. వానాకాలంలో తరచూ వర్షాలు కురుస్తాయనే ఆశతో మెట్టనార్లు పోశారు. వర్షాలు కురుస్తాయనే ఆశతో నారుమడులను వారం పది రోజులు నీటితో తడపకుండా వదిలేయడంతో మట్టిపైన పడిన విత్తనాలను పక్షులు తినగా, భూమి లోపల ఉన్న గింజలు వేడికి నల్లబడి మొలకెత్తకుండా కుళ్లిపోయాయి. ముందస్తుగా కొందరు నారుమడులను తడపడంతో మొలిచిన మొలకలు ఎండవేడిమికి వాడుముఖం పట్టాయి. హోరున వీస్తున్న గాలితో నారు ఆకులు రెండుగా చీలి

- మిగతా 8వ పేజీలో...

కమ్యూనిజాన్ని అంతం చేయాలని కుట్ర



జిల్లా మహాసభలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

- 42శాతం రిజర్వేషన్ల అమలుపై కేంద్రంపై ఒత్తిడి తేవాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

దేవరకొండ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): దేశంలో కమ్యూనిజాన్ని అంతం చేసేందుకు ప్రధాని నరేంద్రమోదీ కుట్ర చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం దేవరకొండలో జరుగుతున్న సీపీఐ జిల్లా 23వ మహాసభలో ఆయన పాల్గొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా సమస్యలపై ప్రజలపక్షాన సీపీఐ వందేళ్లుగా పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. దేశ సంపదను, ప్రభుత్వ ఆస్తులను అదానీ, అంబానీ, కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేసేందుకు కేంద్రం కుట్రపన్నుతోందని విమర్శించారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలోకి వచ్చి కమ్యూనిస్టు పార్టీలతో కలిసి పోరాడాలన్నారు. కమ్యూనిస్టుల బలం రోజురోజుకూ పెరిగిపోతోందని, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో 30కోట్ల మంది కార్మికులు పాల్గొన్నారని గుర్తుచేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదం తెలిపిందని, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సాధించుకోవాలని కోరారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభల్లో చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ మినహా కలిసివచ్చే పార్టీలతో కలిసి పోటీ చేస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులకు కాలపరిమితి నిర్ణయించి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. నదీ జలాల్లో రాష్ట్ర వాటాను తేల్చాలన్నారు. సమావేశంలో నాయకులు పల్లా నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు, ఉజ్జిని రత్నాకర్‌రావు, మల్లేపల్లి ఆదిరెడ్డి, పల్లా దేవేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

జిల్లా కార్యదర్శిగా సత్యం ఎన్నిక

సీపీఐ జిల్లా కార్యదర్శిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా సహాయకార్యదర్శులుగా పల్లా దేవేందర్ రెడ్డి, ఎల్.శ్రవణ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



గుర్రంపోడు భవిత కేంద్రంలో విద్యార్థితో ముచ్చటిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

గుర్రంపోడు, జూలై 15(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం గుర్రంపోడు మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. వంటగదిని, డైనింగ్, పాఠశాల ఆవరణను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు గణితంపై ప్రశ్నలు అడిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే భోజనంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కేజీబీవీ ప్రత్యేకాధికారి విజయశ్రీని ఆదేశించారు. భోజనం, పారిశుధ్య లోపంతో విద్యార్థులకు ఇబ్బందులు కలిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకు ముందు భవిత కేంద్రాన్ని సందర్శించి ఇటీవల ప్రభుత్వం సరఫరా చేసిన ఆట వస్తువులు, ఇతర సామగ్రిని పరిశీలించారు. అనంతరం గుర్రంపోడు తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తుల వివరాలను పరిశీలించారు. భూభారతి దరఖాస్తులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రమణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి అనంతరెడ్డి, డీఈవో భిక్షపతి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మంజుల, ఎంఈవో నోముల యాదగిరి ఉన్నారు.

వ్యాపారాల ద్వారా మహిళలకు ఆర్థిక సాధికారత

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ టౌన్): మహిళలు చిన్న వృత్తి వ్యాపారాల ద్వారా ఆర్థిక సాధికారత సాధించవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అందుకు ప్రభుత్వం, బ్యాంకులు చేయూతనిస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంగళవారం జిల్లా పరిశ్రమలశాఖ ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న మధ్య తరహా వ్యాపారాల, సంస్థల ఏర్పాటుపై స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు నల్లగొండ మునిసిపాలిటీలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సును కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆత్మస్థైర్యంతో మంచి ఆలోచన, పెట్టుబడి, నిబద్ధతతో వ్యాపారాలు ఏర్పాటు చేసి సమాజంలో పెద్ద వ్యాపారవేత్తలుగా రాణించవచ్చన్నారు. ఎంఎస్ఎంఈ, ముద్ర లోన్లు, పీఎంఈజీపీ కింద వివిధ రకాల వ్యాపారాలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. ప్రభుత్వ సాయంతోపాటు బ్యాంకులు సైతం పెట్టుబడి రుణాలు మంజూరు చేస్తాయన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వరరావు, మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ, లాకాలేజీల ఏర్పాటే

చిరకాల కోరిక

- సీఎం సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు యత్నం
- మంత్రి కోమటిరెడ్డి

6

నల్లగొండ రూరల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): నల్లగొండలో ఫార్మసీ, న్యాయ కళాశాలను ఏర్పాటుచేయించడమే తన చిరకాల కోరిక అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఎంజీ యూనివర్శిటీలో మౌలిక సదుపాయాల కోసం రూ.60.22కోట్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

ఎరువు భారం..

సాగు దూరం

- ఎరువుల ధరలు రూ.50 నుంచి 330 పెరుగుదల
- ఉమ్మడి జిల్లా రైతులపై రూ.75.84 కోట్ల అదనపు భారం

7

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న పెన్షనర్లు

నల్లగొండ టౌన్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ అసోసియేషన్ (టాప్రా) జిల్లా ప్రధానకార్యదర్శి పందిరి శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. ఆలిండియా కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సమస్యలు పరిష్కారంపై టాప్రా జిల్లా కమిటీ అధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేసి కలెక్టరేట్ ఏవో మోతీలాల్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్‌కోడ్ చట్టాన్ని, సీపీఎస్‌ను రద్దుచేయాలని, ఓపీఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఐదేళ్లకు ఉద్యోగులతో పాటు పెన్షనర్లకు పీఆర్సీ అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా డీఆర్‌లు ఇవ్వాలన్నారు. అన్ని ఆస్పత్రుల్లో క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ కల్పించాలని కోరారు. సీనియర్ సిటిజన్స్‌కు బస్సు, రైలు, విమాన ప్రయాణాల్లో రాయితీని పునరుద్ధరించాలన్నారు. కమ్యూటేషన్ పీరియడ్ 11 ఏళ్లకు తగ్గించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్, కోశాధికారి ఎండీ.అబ్దుల్ ఖాదర్, డివిజన్ కమిటీ కార్యదర్శి గుండాల భిక్షమయ్య, కే.రాఫెల్, రాపోలు వెంకటేశం, మదనయ్య, అంజయ్య, దేవచిత్తం, తదితరులు పాల్గొన్నారు.



ఆ ఊరితో అనుబంధం..

ఆత్మీయత.. ఇక జ్ఞాపకాలే

- చర్లగూడెం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న నర్సిరెడ్డిగూడెం గ్రామం
- పూర్తికావొచ్చిన రిజర్వాయర్ పనులు
- గ్రామాన్ని ఖాళీచేయిస్తున్న అధికారులు
- అనుబంధాలను వదిలి భారంగా ఊరొదిలి వెళ్తున్న గ్రామస్థులు

6

కాంగ్రెస్ ప్రజాస్వామ్య సెక్యులర్ పార్టీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్

ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్

నల్లగొండ టౌన్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రజాస్వామ్య సెక్యులర్ పార్టీ అని ఎమ్మెల్సీ, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. బీజేపీ మతతత్వ పార్టీ అని, మైనార్టీలపై దాడులు చేస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పేద ప్రజలకు చేసిందేమీ లేదని, ప్రజలు ఆ పార్టీని నమ్మడం లేదన్నారు. నల్లగొండలోని దర్గా ఘాట్ రోడ్డుపై రాజకీయాలు చేయవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేసి రాజకీయంగా ప్రాధాన్యం కల్పిస్తోందన్నారు. అందులో భాగంగానే పార్టీ సీనియర్ నేత డాక్టర్ హఫీజ్‌ఖాన్‌కు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అధిష్ఠానం అవకాశం కల్పించిందన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కోమటిరెడ్డి ప్రజాప్రతినిధిగా గెలిచాక నల్లగొండలో ప్రశాంత వాతావరణం నెలకొందన్నారు. ఇటీవల కొంతమంది మతం, కులం పేరుతో ప్రజల మధ్య ఘర్షణలు పెట్టాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

ఇప్పటికైనా ఘాట్ రోడ్డు పై రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన ఎంఏ.హఫీజ్‌ఖాన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు అబ్బగోని రమేష్‌గౌడ్, మహమ్మద్ ఇంతియాజ్ హుస్సేన్, జూ కూరి రమేష్, వంగూరి లక్ష్మయ్య, సమద్, ఇంతియాజ్ అలీ, ఆమేర్, ఇబ్రహీం, డాక్టర్ ఏఏ.ఖాన్, అజ్జు, మహమ్మద్ షరీఫ్, బురాన్ షరీఫ్, హైమద్, ఎంఏ.ఖయ్యూం బాబా, శ్రీనివాస్, భా స్కర్, కిన్నెర అంజి, పోలే జయకుమార్, గాలి నాగరాజు, గాలి రవి, పెరిక అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్థాయికి తగ్గట్టు సీఎం వ్యవహరించాలి

ఎమ్మెల్సీ కోటిరెడ్డి హితవు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

మిర్యాలగూడ, జూలై 15(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డికి స్థాయికి తగిన విధంగా వ్యవహించాలని ఎమ్మెల్సీ కోటిరెడ్డి హితవు పలికారు. మంగళవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆర్థిక పరిస్థితిని విమర్శించే ముందు సీఎం కాకముందు రేవంత్‌రెడ్డికి రూ.10 వేల అప్పుకూడా పుట్టలేదన్న సంగతి గుర్తుంచుకోవాలన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో జరిగిన అధికారిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సభలో సీఎం రాజకీయ విమర్శలు చేయడం అవగాహన లేమిని తెలియజేస్తుందన్నారు. జగదీశ్‌రెడ్డి ఎత్తుగురించి మాట్లాడేటప్పుడు, మీ ఎత్తు గురించి కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని అడిగితే చెబుతారన్నారు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అని ఎద్దేవా చేయడం దుర్మార్గమన్నారు. 60వేల ఉద్యోగాల ఇచ్చినట్లు చెప్పుకోవడానికి సిగ్గుపడాలన్నారు. నోటిఫికేషన్ వే శారా? పరీక్షలు నిర్వహించారా? అని అ న్నారు. బీఆర్ఎస్ హయంలో వేసిన కొ లువులను తమ గొప్పగా చెప్పుకోవడాని కి కొంచెమైనా జ్ఞానం ఉండాలన్నారు. కాంగ్రెస్ అడ్డా అని చెప్పుకోవడం సిగ్గుచేటని, 2018లో ఒక్క స్థానానికే పరిమితమైన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. పాలన చేతగాని రేవంత్‌రెడ్డికి సీ ఎం పదవిని ఇచ్చి జాతీయ పార్టీ తన ప్రతిష్ఠను దిగజార్చుకుందన్నారు. సమావేశంలో డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నారాయణ్ అమిత్

ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్

నల్లగొండ (కలెక్టరేట్), జూలై 15 (ఆంధ్రజ్యోతి): నిర్దేశించిన సమయంలోగా వనమహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తిచేయాలని ఇన్‌చార్జి అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎంపీడీవోలతో వారాంతపు సమీక్ష నిర్వహించారు.

సోక్‌పిట్ల నిర్మాణం, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో న్యూట్రీ గార్డెన్ల పెంపకం, మొక్కలకు గుంతలు తవ్వడం, నాటడం, నర్సరీలు చేపట్టడం, స్వచ్ఛభారత్ కింద పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ, ఇందిరమ్మ ఇళ్లలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ, వర్మి కంపోస్టు తదితర అంశాలను ఆయన సమీక్షించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, డీపీవో వెంకయ్య, సంక్షేమ అధికారి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.



మానవ సంబంధాలే ఊర్లకు బలం.

అ ఆ ఊరితో.. నుబంధం ఆ త్మీయత

ఇక జ్ఞాపకాలే..

అక్కా ఏమైందే పొద్దున్నుంచీ కనిపిస్తలేవు.. ఒంట్లో ఎట్లుందే ఏమైన అయ్యిందా, అయ్యో జ్వరమొస్తే చెప్పొచ్చు గదే, వెళ్లి మందులైనా తెచ్చిద్దు.. ఇలా పల్లెల్లో ఒకరికొకరుగా ఉన్నోళ్లు ఇప్పుడు ఒక్కో ఊరిలో ఉంటున్నారు. ఇప్పుడు బంధాలు, అనుబంధాలన్నీ వారికి అవతల గట్టుగా ఉన్నాయి. ఒకప్పుడు గట్టు సమీపంలోని చెరువు ఊరందరినీ చల్లగా చూసి పొట్టనింపితే ,ఆ చెరువును రిజర్వాయర్ చేసేందుకు ఊళ్లను ఖాళీ చేయించారు. అందులో నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం నర్సిరెడ్డిగూడెం ఒకటి. గుట్టలు, పచ్చల పొలాల మధ్య కళకళలాడిన ఊరు, గ్రామస్థులు ఊరొదిలిపోవడంతో కళావిహీనమైంది. అక్కడి ప్రజలూ అనుబంధాలకూ దూరమయ్యారు ఊరితోనూ, అందరితోనూ...

ఒకరికొకరంగా ఉండేవాళ్లం.. ఎవరికీ ఇలా కావొద్దు..



(ఆంధ్రజ్యోతి-మర్రిగూడ)

నర్సిరెడ్డిగూడెం గ్రామం 250 ఏళ్ల కిందట ఏర్పాటైనట్లు గ్రామస్థులు తెలిపారు. 1250 జనాభా గల ఈ గ్రామంలో 298 కుటుంబాలు జీవనం సాగించేవి. వ్యవసాయమే ఉపాధిగా జీవిస్తున్న వారే అత్యధికంగా ఉండేవారు. ఈ గ్రామంలో 915 ఎకరాలు ఉండగా 95 మంది రైతులు ఉన్నారు. సమీపంలోనే చర్లగూడెం చెరువు ఉండటంతో సాగు, తాగునీటికి అంతగా ఇబ్బంది పడేవారు కాదు. ఏ కష్టమొచ్చినా ఒక్కతాటిపై నిలబడి ఒకరికొకరు సాయం చేసుకునేవారు. ఏ అరమరికలు లేని గ్రామంగా నర్సిరెడ్డిగూడెంకు పేరుంది. పార్టీల పరంగా ఎవరు ఎలా ఉన్నా గ్రామం విషయానికొస్తే అంతా ఏక తాటిపై ఉండేవారు.

ఒకనాడు వరంగా ఉన్న చర్లగూడెం చెరువు నేడు వారి వలసకు కారణమైంది. ప్రస్తుతం చెరువును రిజర్వాయర్‌గా మారుస్తున్నారు. ఈ రిజర్వాయర్ కింద మొదట ముంపునకు గురవుతున్న గ్రామం కూడా ఇదే. చెరువు నీడనే బతికిన ఈ గ్రామస్థులు ఈ చెరువు ముంపు పరిధిలో ఉండటం, వర్షాకాలం సమీపిస్తుండటం, రిజర్వాయర్ పనులు పూర్తికావస్తున్న నేపథ్యంలో అధికారులు గ్రామాన్ని ఖాళీ చేయించారు. రిజర్వాయర్ నిర్మాణంతో సర్వం కోల్పోయిన నర్సిరెడ్డిగూడెం గ్రామస్థులు చెట్టుకొకరు పుట్టకొకరుగా వెళ్లిపోయారు. ఒకనాడు బంధాలు, అనుబంధాలు, ఆత్మీయతను పంచుకున్న గ్రామస్థులు గతాన్ని తలుచుకుని కన్నీటి పర్యంతమవుతున్నారు.

● ఇదీ ప్రాజెక్టు నేపథ్యం

ఫ్లోరైడ్ నుంచి విముక్తి కల్పించాలనే ఉద్దేశంలో 2015లో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా మర్రిగూడ మండలం చర్లగూడెం రిజర్వాయర్‌ను నిర్మాణానికి పూనుకుంది. ఇందులో భాగంగా రూ.1,452 కోట్లతో 3,247 ఎకరాల విస్తీర్ణంలో రిజర్వాయర్ చేపట్టనుండగా, దీని కింద నర్సిరెడ్డిగూడెం, చర్లగూడెం, ఎంకపల్లి, వెంకటపల్లి తండాలు పూర్తిగా ముంపుకు గురవుతున్నట్లు అధికారులు గుర్తించారు. రిజర్వాయర్ ఆయకట్టు నిర్మాణానికి అతి సమీపంలో ఉన్న మొదటి గ్రామం నర్సిరెడ్డిగూడెం. ఈ గ్రామస్థులందరికీ చింతపల్లి మండలంలోని సాయిబాబా టెంపుల్ వెనక భాగంలోని ప్రభుత్వ భూమిని కేటాయించారు. 257 మందికి పునరావాసం కల్పిస్తున్నట్లు ధ్రువపత్రాలు ఇవ్వగా, ఇంకా 41 మంది బాధితులకు అందజేయలేదు. అదే విధంగా 75మంది భూనిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, భూనష్టపరిహారం అందించలేదు. అయితే తమను బలవంతంగా ఖాళీ చేయించారని బాధితులు వాపోతున్నారు. బాధితులకు ఇంటి స్థలాన్ని ఇచ్చి నేరుగా ఇంటిని నిర్మించి ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ అమలు చేయలేదు.

● ఒక్క కుటుంబంలా ఉండేవాళ్లం



గ్రామంలోని ప్రజలం కులం, మతం భేదాలు లేకుండా ఆత్మీయంగా కలిసి ఉండేవాళ్లం. మా గూడెం చుట్టూ గుట్టలు ఉండేవి. పొద్దున లేస్తే ఉమ్మడి కుటుంబంలా ఉంటూ ఒకరికొకరు వరసలు పెట్టి పలకరించుకునేవాళ్లం. ఊరు వదిలి శివన్నగూడెంకు వచ్చి ఉంటున్నాం. మా పల్లెలో బంధాలను మరువలేక పోతున్నాం.

● మాదగోని సత్తమ్మ, మాజీ ఎంపీటీసీ



ఇంటి సామానుతో ఊరొదిలి వెళ్తోన్న ఓ కుటుంబం(ఫైల్)

నా పిల్లలు చెల్లా చెదురయ్యారు



నాకు ముగ్గురు కుమారులు, కుటుంబం ఉమ్మడిగా ఉండేది. ఊరిలోనే కలిసి ఉండేవారం. రిజర్వాయర్ పుణ్యమా అంటూ నా కుమారులు చెల్లా చెదురయ్యారు. పనుల కోసం ఇద్దరు హైదరాబాదులో ఉంటున్నారు. అందరికీ దూరంగా ఉండే పరిస్థితి వచ్చింది. 10 మంది మనమళ్లు, మనవరాళ్లతో కలిసి ఉండే నేను ప్రస్తుతం చిన్నకుమారుడితో కలిసి శివన్నగూడెంలో ఇల్లు తీసుకుని ఉంటున్నా. ఈ జీవిత చరమాంకంలో ఈ పరిస్థితి ఎవరికీ రావొద్దు.

అయితగోని వెంకటయ్యగౌడ్,

మరో ఊరిలో కూలీనయ్యా



మా ఊరిలో నాకు జీవనాధారంగా వ్యవసాయ భూమి ఉంది. రిజర్వాయర్ కింద నా మూడు ఎకరాల భూమి పోయింది. భూమికి నష్ట పరిహారం అందింది. ఆర్ అండ్ఆర్ ప్యాకేజీ పునరావాసంలో నా పేరు లేని లేదు. ఇప్పటివరకు నా భూమిలో సేద్యం చేసుకుని కుటుంబాన్ని పోషించుకునే వాడిని. ఇప్పుడు కొత్తగూడెం వలస వచ్చి వ్యవసాయం లేక కూలి పని చేసుకుంటున్నాం. ఊర్లో ఉంటే కలోగంజో కలిసి బతికేవాళ్లం.. ఇప్పుడిలా దూరంగా తెలియని ఊరిలో ఉండాల్సి వస్తోంది.

మాదగోని యాదయ్య, భూ నిర్వాసితుడు (కొత్తగూడెం)

కోలుకున్న విద్యార్థినులు

దేవరకొండ, జూలై 15 (ఆంధ్రజ్యోతి):నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం ముదిగొండ గిరిజన ఆశ్రమ పాఠశాలలో తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న 12 మంది విద్యార్థినుల ఆరోగ్యం మెరుగుపడిందని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రకాష్ తెలిపారు. వారిని పాఠశాలకు పంపించినట్లు ఆయన తెలిపారు. కాగా అస్వస్థతకు గురైన 45 మంది విద్యార్థినుల ఆరోగ్యం మెరుగుపడిందని ఆర్డీవో రమణారెడ్డి తెలిపారు. పాఠశాలను దేవరకొండ తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో డానియల్ మంగళవారం సందర్శించారు. ఆశ్రమ పాఠశాల్లో మరో రెండు రోజులు వైద్యశిబిరం కొనసాగిస్తామని వైద్యులు తెలిపారు. ఇదిలా ఉండగా విధుల్లో నిర్లక్ష్యం వహించి 45 మంది విద్యార్థినుల అస్వస్థతకు కారణమైన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేదాద్రిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

స్వాతంత్ర్య సమరయోధుడు గుండు నరసయ్య మృతి



నరసయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జుట్టుకొండ సత్యనారాయణ



నరసయ్య(ఫైల్‌ఫొటో)

పెన్‌పహాడ్, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా పెన్‌పహాడ్ మండలం మహమ్మదాపురం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు గుండు నరసయ్య(102) మంగళవారం అనారోగ్యంతో మరణించారు. ఆయనకు నలుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు. నర్సయ్య గ్రామంలో పటేల్ పట్వారీగా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిషలు కృషి చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. సూర్యాపేట మాజీ మునిసిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావులు నర్సయ్య మృతదేహం వద్ద నివాళులర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. అదేవిధంగా నర్సయ్య అంత్యక్రియల్లో వివిధ పార్టీ నాయకులు బిట్టు ఇందిరావెంకన్న, కొండేటి లచ్చయ్య, కొండెటి పవన్‌కుమార్, భూక్య శివనాయక్, భూక్య సందీప్‌రాథోడ్, కొండేటి లచ్చయ్య, కొండేటి రజిని సుధాకర్, సముద్రాలు శ్రీనివాస్‌లు, సముద్రాల రాంబాబు, పత్తిపాక వేణుదర్, ఎర్రంశెట్టి రామలింగయ్య, బొలిశెట్టి సత్యం, కర్నాటి సైదులు, అజయ్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు లారీ దగ్ధం



పూర్తిగా దగ్ధమై బూడిదైన లారీ

వలిగొండ, జూలై 15 (ఆంధ్రజ్యోతి):సాంకేతిక కారణాలతో లోడుతో ఉన్న లారీ సోమవారం అర్ధరాత్రి పూర్తిగా దగ్ధమైంది. యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ ఎస్‌ఐ యుగేందర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుంచి చెన్నైకి ప్లాస్టిక్ ముడిపదార్థం లోడుతో లారీ బయలుదేరింది. నాతాళ్లగూడెం గ్రామశివారుకు సోమవారం రాత్రికి చేరుకోగానే లారీ కింది భాగంలో షార్ట్‌సర్క్యూట్ అయ్యింది. అప్రమత్తమైన డ్రైవర్ లారీని పక్కకునిలిపాడు. ఒక్కసారిగా మంటలు వ్యాపించి లారీలోని ప్లాస్టిక్ ముడిపదార్థాంతో పాటు, లారీ దగ్ధమైంది. ఫైర్‌ఇంజన్ మంటలు ఆర్పేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. డ్రైవర్ రహీసూల్ ఫిర్యాదుమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఫార్మసీ, లా కాలేజీల ఏర్పాటే చిరకాల కోరిక

● సీఎం సహకారంతో విద్యావ్యవస్థలో
● సమూల మార్పులకు ప్రయత్నిస్తున్నాం : మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): నల్లగొండలో ఫార్మసీ, న్యాయ(లా)కాలేజీలను ఏర్పాటుచేయించడమే తన చిరకాల కోరిక అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు తనను ఆశీర్వదిస్తున్నారని, వారి ఉన్నతి కోసం ఎంతచేసినా తక్కువేనన్నారు. జిల్లాను అన్నిరంగాల్లో అగ్రస్థానాన నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. మంగళవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా నల్లగొండలోని మహాత్మగాంధీ విశ్వవిద్యాలయం, పలు కాలేజీలు, పాఠశాల విద్యకు సంబంధించిన పలు అంశాలపై వారితో చర్చించారు. మంత్రి మాట్లాడుతూ ఎంజీ యూనివర్శిటీలో మౌలిక సదుపాయాల కోసం రూ.60.22 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే కొత్త కోర్సుల గురించి ఆరా తీయగా కొత్తగా ఫార్మసీ, ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం లాంటి కోర్సులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని యూనివర్శిటీ వైస్‌చాన్స్‌లర్ అల్తాఫ్ హుస్సేన్ మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి దీనిపై సీఎంతో చర్చిస్తామని చెప్పారు. నల్లగొండలో యూనివర్శిటీ కాలేజీ ఆఫ్ ఫార్మసీ, లా కాలేజీల ఏర్పాటు చేయాలనేది తన చిరకాల కోరిక అని, అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామన్నారు. త్వరలో ఈ నూతన కోర్సులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఇక యూనివర్శిటీ చాలా ప్రతిష్టాత్మకమైనదని, దాని ఖ్యాతిని మరింత పెంచేలా వైస్ చాన్స్‌లర్, రిజిస్ట్రార్‌తో పాటు పాలకసభ్యులు పని చేయాలన్నారు. ఇక జిల్లాలోని పలు కాలేజీలు, పాఠశాల విద్యకు సంబంధించి కూడా పలు అంశాలపైనా చర్చించారు. డిగ్రీ, జూనియర్ కాలేజీల్లోని మౌలిక సదుపాయాలు, హైస్కూల్స్ బలోపేతం కోసం అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌తో ప్రభుత్వ కాలేజీలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై మాట్లాడుతానన్నారు. సమీక్షలో విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, సాంకేతిక, ఉన్నత విద్యామండలి కమిషనర్ శ్రీదేవసేన, ఎంజీ యూనివర్శిటీ వీసీ అల్తాఫ్‌హుస్సేన్, రిజిస్ట్రార్ రవి తదితరులు పాల్గొన్నారని మంత్రి కార్యాలయం మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

కాంగ్రెస్‌లో హాట్‌టాపిక్‌గా సీఎం ప్రసంగం

● పార్టీలో వర్గపోరు వద్దని సూచన
● సమస్యలుంటే తన వద్దకూ రావచ్చని సీఎం రేవంత్‌రెడ్డి సలహా



మోత్కూరు, జూలై 15(ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో నిర్వహించిన రేషన్‌కార్డుల పంపిణీ సభలో సీఎం రేవంత్‌రెడ్డి తుంగతుర్తి కాంగ్రెస్ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడిన తీరు నియోజకవర్గంలో హాట్‌టాపిక్‌గా మారింది. తుంగతుర్తి కాంగ్రెస్‌లో వర్గాలు ఉన్నాయన్నది సీఎం గుర్తించారని, వర్గాల మధ్య ఉన్న సమస్య పరిష్కారానికి మార్గం కూడా చూపించారని పలువురు కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా మందుల సామేల్‌ను ఢిల్లీ అధిష్ఠానం టికెట్ ఇస్తే, ఎన్నికల ఖర్చుకు రూ.50 వేలు జేబులో పెట్టుకుని, జేబుకు సోనియాగాంధీ బొమ్మ పెట్టుకుని వస్తే తుంగతుర్తి ప్రజలు తమ రక్తాన్ని చెమటగా మార్చి, గుండెల్లో పెట్టుకుని, తమ భుజాలపై మోసి 60 వేల ఓట్ల మెజార్టీతో సామేల్‌ను గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అదేవిధంగా వారందరూ నీ కుటుంబ సభ్యులు, వారిని మంచిగ చూసుకోవాలని ఎమ్మెల్యే సామేల్‌కు సూచించారు. ఒకరికి బాధ ఉంటుంది. ఒకరికి దుఃఖం ఉంటది, ఒకరికి కోపం ఉంటది. ఒకరికి ఆలోచన ఉంటది, ఒకరికి ఆశ ఉంటది. శాసనసభ్యుడివి నీవు ఓపికతో అందరిని కలుపకపోవాలి. వారిని కడుపులో పెట్టుకుని చూసుకోవాల్సి పెద్దన్న బాధ్యత నీదేనని చెప్పారు. ఏదైనా సమస్య ఉంటే పక్కన ఉత్తమన్న ఉన్నడు, కాదంటే మీ ఎంపీ చామల కిరణ్ ఉన్నడు, కాదుకూడదంటే అడ్లూరి లక్ష్మణ్ ఉన్నడు, అక్కడ కూడా కాకుంటే పైన నేనున్నా అంటూ సూచించారు. మీరు అధైర్య పడవద్దు. స్థానిక సంస్థల ఎన్నికలు సర్పంచులైన, ఎంపీటీసీ కావచ్చు, జడ్పీటీసీ కావచ్చు ఏ ఎన్నికలైన మిమ్ములను గెలిపించే బాధ్యత పార్టీ, ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఎమ్మెల్యే సామేల్‌ను గెలిపించే బాధ్యత మీరు తీసుకున్నరు, మిమ్ములను గెలిపించే బాధ్యత మేం తీసుకుంటామని సీఎం అన్నారు. తొందరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయన్నారు. నల్లగొండలో నిఖార్సైన కార్యకర్తలు ఉన్నారు, వారు కష్టపడతారు. నల్లగొండకు ప్రత్యేకంగా సమయం ఇచ్చి వారి సమస్యలు తీర్చాలని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు సూచించారు. నల్లగొండ కార్యకర్తలకు ఆవేశం ఎక్కువ కానీ వారు చెడ్డ వారు కాదు, వారికి కోపం వస్తే దాచుకునే తత్వం లేదు. కోపంగా మాట్లాడుతారు కాని వివరించి చెబితే వారు అర్థం చేసుకుంటరు, వింటారని సీఎం చెప్పారు. సీఎం కాంగ్రెస్ కార్యకర్తల గురించి మాట్లాడేటప్పుడు పలుమార్లు ఎమ్మెల్యే సామేల్ భుజం తట్టారు. తుంగతుర్తి కాంగ్రెస్‌లో ఉన్న విబేదాలను గుర్తించే సీఎం ఇలా మాట్లాడారని చెప్పుకుంటున్నారు. సీఎం తీసుకుంటున్న చొరవతోనైనా కాంగ్రెస్‌లో వర్గాలు సమసి పోతాయా లేదా అన్నది వేచిచూడాల్సిందే.

కన్నీరైన పల్లెర్ల

● భార్య కుట్రలో హతమైన స్వామి ● గ్రామంలో విషాదఛాయలు

ఆత్మకూరు(ఎం), జూలై 15 (ఆంధ్రజ్యోతి) : భార్య కుట్రలో హతమైన వస్తుప్పల స్వామి స్వగ్రామం యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం పల్లెర్లలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. జరిగిన దారుణాన్ని ప్రతీ ఒక్కరూ ఖండించడంతో పాటు కన్నీటిపర్యంతమయ్యారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్వామికి మేనమామ కుమార్తె స్వాతితో 22 ఏళ్ల కిందటే వివాహమైంది. వారికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. స్వామి తండ్రి చనిపోగా ఏకైక కుమారుడిని కోల్పోయానని తల్లి లక్ష్మమ్మ రోదించింది. తండ్రి మృతదేహాన్ని చూసి స్వామి పిల్లలు కంటతడిపెట్టారు. స్వామి హత్యకు కారకులైన నిందితులకు కఠిన శిక్ష పడాలని, వారి జీవితఖైదు విధించాలని బంధువులు డిమాండ్ చేశారు.



స్వామి మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లి, కుమార్తె



రోదిస్తూ ఆసుపత్రికి వస్తున్న బంధువులు

ఆర్తనాదాలతో మార్మోగిన భువనగిరి ఆసుపత్రి

భువనగిరి టౌన్, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : మూటకొండూరు మండలం కాటేపల్లిలో సినిఫక్కీలో దారుణహత్యకు గురైన వస్తుపుల స్వామి బంధుమిత్రుల రోదనలతో యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని జిల్లా ఆస్పత్రి ప్రాంగణం మంగళవారం మార్మోగింది.వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడనే నెపంతో భార్యనే కారు ప్రమాదం రూపంలో హత్య చేయించింది. స్వామి మృతదేహాన్ని చూసేందుకు సమాచారాన్ని అందుకున్న బంధుమిత్రులు పెద్దసంఖ్యలో జిల్లా ఆస్పత్రికి చేరుకున్నారు. దీంతో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా పట్టణ పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటుచేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య



శివ(ఫైల్‌ఫొటో)

యాదగిరిగుట్ట రూరల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపురంలో అప్పుల బాధలు భరించలేక యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సీఐ బొడ్డుపల్లి భాస్కర్ మంగళవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సైదాపురం గ్రామానికి చెందిన పల్లెపాటి శివ(25) వైటీడీఏ అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. అతడికి వ్యక్తిగతంగా అప్పులు పెరిగిపోవడంతో ఉదయం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. శివ తండ్రి నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కట్టంగూరులో కౌలు రైతు..



యాదయ్య(ఫైల్)

కట్టంగూరు, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా కట్టంగూరులో అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్‌ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రంలోని అంబేడ్కర్‌నగర్‌కు చెందిన మాతంగి యాదయ్య(57) తనకున్న ఎకరం భూమితో పాటు మరో ఆరు ఎకరాలను కౌలుకు తీసుకొని పత్తి పంటను సాగుచేశాడు. రెండేళ్లుగా కాలం కలిసి రాక పంట దిగుబడి రాకపోవడంతో అప్పుల పాలయ్యాడు. ప్రస్తుత సేద్యం చేసిన పత్తి చేను కళ్లెదుటే ఎండిపోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. వారం రోజులుగా ఇంట్లో కుటుంబసభ్యులతో అప్పులు పెరిగిపోయాయని వాపోయాడు. ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో వరండాలో ఉరివేసుకున్నాడు. సాయంత్రం యాదయ్య భార్య ఇంటికి వచ్చి చూసే సరికి అప్పటికే మృతి చెందాడు. సుమారు రూ.6లక్షలు అప్పు చేసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. యాదయ్య కుమారుడు మహేష్ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ రవీందర్ తెలిపారు.

విద్యుదాఘాతంతో కూలీ మృతి



గోవర్ధన్(ఫైల్‌ఫొటో)

చిలుకూరు, జూలై 15 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలంలో విద్యుదాఘాతంతో కూలీ మృతి చెందాడు. ఎస్‌ఐ సురభి రాంబాబు తెలిపినవివరాల ప్రకారం జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన దాసి గోవర్దన్(28) కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. మంగళవారం గ్రామానికి చెందిన రైతు గుంటు వెంకన్న పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్ సరఫరా కావడం లేదని, చూడాలని గోవర్దన్‌ను కోరాడు. ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజులను గోవర్దన్ తీసి మరమ్మతు చేస్తుండగా 11కేవీ వైర్లు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి బావ శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వెల్డర్..



కృష్ణ(ఫైల్‌ఫొటో)

భువనగిరిటౌన్, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరిలో మంగళవారం పట్టాలు దాటుతుండగా గూడ్స్‌రైలు ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానిక రైల్వేస్టేషన్ ఎదురుగా ఉండే సంతోష్‌నగర్‌కు చెందిన వెల్డర్ కార్మికుడు మిట్టపల్లి కృష్ణ(56) అర్బన్‌కాలనీ రైల్వే క్రాసింగ్ వద్ద పట్టాలు దాటుతుండగా అదే సమయంలో వరంగల్ నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్తున్న గూడ్స్‌రైలు ఢీకొట్టడంతో మృతి చెందాడు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కృష్ణకు భార్య, ముగ్గురు కుమారుడు ఉన్నారు.

మృతదేహం ఆచూకీ లభ్యం

యాదగిరిగుట్ట రూరల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : ఓ వ్యక్తి మృతదేహం ఆచూకీ లభించిందని యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సీఐ భాస్కర్ తెలిపారు. ఆయన మంగళవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సెల్‌ఫోన్ ఆధారంగా ఈ నెల 14న లభించిన మృతదేహం గుట్ట మునిసిపాలిటీ పరిధిలోని కొత్తగుండ్లపల్లి గ్రామానికి చెందిన బండ వెంకటేశ్(48)గా గుర్తించినట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అందజేశామన్నారు. వెంకటేష్ కుమారుడు ప్రేమ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురికి గాయాలు

అడ్డగూడూరు, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : యాద్రాదిభువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం చౌళ్లరామారం వద్ద రోడ్డు దాటుతుండగా బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నపడిశాల గ్రామానికి చెందిన బండారు పుష్ప హైదరాబాద్‌లోని బంధువుల వద్దకు వెళ్లే క్రమంలో చౌళ్లరామారం స్టేజీ వద్ద బస్సు కోసం రోడ్డును దాటుతోంది. అదే సమాయంలో సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన పెద్ది వీరేష్ ద్విచక్రవాహనంపై అటుగా వెళ్తూ రోడ్డుదాటుతున్న పుష్పను ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఆమెతో పాటు వీరేష్‌కి గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో భువనగిరి ఏరియా ఆసుప్రతికి తరలించారు. ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు.

చౌటుప్పల్ పట్టణంలో..

చౌటుప్పల్ రూరల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రం వలిగొండ ఎక్స్ రోడ్డు వద్ద ఆటోను కారు ఢీకొట్టడంతో పలువురికి గాయాలయ్యాయి. సీఐ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని ఆశ్రమం నుంచి పలువురు ఆటోలో వస్తున్నారు. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కారు ఆటోను ఢీకొట్టింది. దీంటో ఆటోపల్టీలు కొడుతూ ముందువెళ్తున్న బైకును ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటోడ్రైవర్ శక్తి నాగరాజు, ప్రయాణికులు గుప్పల్లి స్రవంతి, బాదం కవిత, కోటేశ్వరి, కానుగుల విష్ణు, గడ్డం నవీన్‌రెడ్డితో పాటు ద్విచక్రవాహనం నడుపుతున్న దుబేకు గాయాలయ్యాయి. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఆకట్టుకున్న 'బుద్ధునితో నా ప్రయాణం'



బుద్ధుడితో నా ప్రయాణం నాటిక ప్రదర్శిస్తున్న కళాకారులు

నల్లగొండ, నాగార్జునసాగర్ జూలై 15(ఆంధ్రజ్యోతి): బుద్దిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాకేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం రాత్రి 'బుద్ధునితో నా ప్రయాణం' తెలుగు నాటకం ప్రదర్శించారు. బాబా సాహెబ్ బీఆర్ అంబేడ్కర్ జీవిత వృత్తాంతం ఆధారంగా రూపొందించిన తెలుగు నాటకంలో బాల్యం, విద్య, సామాజిక మార్పుకోసం, సాంస్కృతిక మార్పు కోసం అంబేడ్కర్ జీవితంలో ప్రభావితం చేసిన బుద్ధుని రచనలను నటీ, నటులు ప్రదర్శించారు. సుమారు రెండు గంటల పాటు సాగింది. ఈ కార్యక్రమంలో బుద్దిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు పరందాములు, సంకు లింగయ్య, నామ వెంకటేశ్వర్లు, మండల అంజనేయులు, హరి, విష్ణు, రామయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం సిబ్బంది నల్లగొండకు వచ్చి బుద్ధునితో నా ప్రయాణం నాటకాన్ని తిలకించారు.

నాటిక శక్తివంతమైన కళారూపం

● నల్లగొండలో రాష్ట్రస్థాయి నాటకోత్సవాలు ప్రారంభం



కళాకారులకు జ్ఞాపిక అందజేస్తున్న నిర్వాహకుడు కొలనుపాక రవికుమార్

నల్లగొండ, జూలై 15(ఆంధ్రజ్యోతి): నాటిక శక్తివంతమైన కళా రూపమని, ప్రేక్షకులను అలరించడమే కాకుండా సామాజిక సమస్యల గురించి ఆలోచింపజేస్తుందని రాష్ట్ర రంగస్థల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు తడకళ్ల రామచంద్రరావు అన్నారు. కోమలి కళా సమితి నల్లగొండ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాకేంద్రంలోని చినవెంకటరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ రాష్ట్రస్థాయి నాటకోత్సవాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిక నైతిక విలువలను పెంపొందిస్తుందన్నారు. నాటికలు అనేక రకాలుగా ఉంటాయని, వాటిలో హాస్య, విషాద, చారిత్రక, సామాజిక నాటకాలు ఉన్నాయన్నారు. నాటికలకు ఒకప్పుడు ఎక్కుగా ఆదరణ ఉండేదని, ప్రజలు నాటికలను భాగా చూసేవారన్నారు. టీవీలు, సినిమాల ప్రభావంతో మరుగున పడిపోతున్నాయన్నారు. ప్రజల నడవడిక, మనుగడ ప్రధానంగా నాటికల్లో కనిపిస్తాయన్నారు. ప్రస్తుతం సినిమాల్లో, టీవీల్లో నటించే కళాకారులు ఒకప్పుడు రంగస్థలం నుంచి వచ్చినవారేనని అన్నారు.

ఆకట్టుకున్న స్వప్నం రాల్చిన అమృతం నాటిక

ఈ సందర్భంగా స్వప్నం రాల్చిన అమృతం నాటికను ప్రదర్శించారు. రమేష్ దర్శకత్వంలో రూపొందించిన ఈ నాటిక భార్యాభర్తల బంధానికి అనుబంధానికి విలువనిచ్చేది. 'కాకుల్లో ఉన్న కనీస జ్ఞానం మనలో లేకపోతే ఎలా... అని తెలియజేప్పేదే నాటిక సారాంశం. నటీ, నటులు తమ పాత్రలకు తగినట్లుగా పోషించారు. అనంతరం 'ఈ మంచం నాదికాదు' అనే నాటికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఆర్ విద్యా సంస్థల చైర్మన్ కొలనుపాక రవికుమార్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జి. వెంకటరెడ్డి, జెల్లా శ్రీశైలం, కోమలి కళా సమితి వ్యవస్థాపకుడు బక్క పిచ్చయ్య. గౌరవాధ్యక్షుడు పి. రఘుపతి, ప్రధాన కార్యదర్శి ఎంఎల్. నర్సింహారావు, ఉపాధ్యక్షుడు కుమార్, బాబు, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.



అమృతం నాటిక ప్రదర్శిస్తున్న కళాకారులు

ఎరువు భారం.. సాగు దూరం

» డీఏపీ, యూరియా మినహా మిగతా ఎరువుల ధర పెంపు » బస్తాకు రూ.50 నుంచి రూ.330 పెరుగుదల » ఆందోళనలో అన్నదాతలు



వర్షాకాలం ప్రారంభమై నెల పదిహేను రోజులు అవుతోంది. వర్షాలు లేక, వ్యవసాయం సాగక రైతుల బాధ వర్ణనాతీతంగా ఉంది. దీనికి తోడు ఎరువుల కంపెనీలు కాంప్లెక్స్, పొటాష్ ధరలు పెంచడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల పంటల మద్దతు ధర పెంచిన వెంటనే ఎరువుల ధరలు పెరగడంతో పంటల మద్దతు ధర పెంచి ఏం లాభమని రైతులు వాపోతున్నారు. ధాన్యం మద్దతు ధర క్వింటాకు రూ.69 పెంచగా, ఎరువుల ధరలు రూ.50 నుంచి రూ.330ల వరకు పెరిగాయి.

- ఆంధ్రజ్యోతి, మోత్కూరు

ఎరువుల కంపెనీలు డీఏపీ, యూరియా మినహా మిగతా అన్ని రకాల కాంప్లెక్స్ ఎరువులు, పొటాష్ ధరలు భారీగా పెంచాయి. డీఏపీ ఎక్కువగా వాడడం వల్ల భూమిలో భాస్వరం నిల్వలు పెరిగిపోతున్నాయని రైతులు డీఏపీ తగ్గించి ఇతర కాంప్లెక్స్ ఎరువులే వాడుతున్నారు. పెరుగుతున్న కూలి రేట్లు, యంత్ర పరికరాల ధరలకు తోడు ఎరువుల ధర పెరగడం, సమయానుకూలంగా వర్షాలు కురియక పోవడంతో రైతులు వ్యవసాయ చేయక పోవడమే మేలన్న ఆలోచనకు వస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి సరుకుల ధరలు పెరిగినందునతయారీ ఖర్చులు భారమై తమకు గిట్టుబాటు కావడంలేనందున ఎరువుల ధరలు పెంచినట్టు కంపెనీల యజమానులు చెబుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. డీఏపీ (రూ.1350), 28-28-0(1700), యూరియా (రూ.266.50) రేట్లు మాత్రం పెరగలేదు. ఇప్పుడు మార్కెట్లో ధర పెరిగిన ఎరువుల బస్తాలే విక్రయిన్నారు.

యూరియా కొరత...

ఉమ్మడి జిల్లాలో వర్షాలు లేక ఎరువుల వాడకం పెద్దగా లేకపోయినా యూరియా కొరత ఏర్పడింది. బస్తా రూ.270 నుంచి రూ.280 అమ్మాల్సి ఉండగా తమకు డీలర్ షిప్ ఉన్నా ఎక్కువ ధర తీసుకుని స్టాకిస్టులు ఇస్తున్నారని చెబుతూ వ్యాపారులు రూ.330 వరకు అమ్ముతున్నట్లు రైతులు చెబుతున్నారు. యూరియా సరఫరా తగ్గించి నానో(ద్రవం) యూరియా వాడాలని చెబుతున్నారని, రైతులు నానో యూరియా పట్ల ఆసక్తి చూపడం లేదని వ్యాపారులు చెబుతున్నారు.

వ్యవసాయం ఇప్పటికే గిట్టుబాటు కావడం లేదు



అదను ప్రకారం వర్షాలు కురియక, పంటలకు గిట్టుబాటు ధర లేక ఇప్పటికే ఏ పంట వేసినా గిట్టుబాటు కావడం లేదు. దీనికి తోడు ఎరువుల ధరలు పెంచారు. దీంతో మరింత నష్టం వస్తుంది. కంపెనీలు కాంప్లెక్స్, పొటాష్‌పై పెంచిన ధరలు తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో పంటల సాగు తగ్గించుకోవాల్సిందే.

- బద్దం స్వామిరెడ్డి, రైతు, ఆరెగూడెం

రైతులపై అదనపు భారం

డీఏపీ కాకుండా ఏడాదికి రైతులు యాదాద్రిభువనగిరి జిల్లాలో సుమారు 36వేల టన్నుల కాంప్లెక్స్, సూర్యాపేట జిల్లాలో సుమారు 71వేల టన్నుల కాంప్లెక్స్, నల్లగొండ జిల్లాలో సుమారు 1.14లక్షల టన్నుల కాంప్లెక్స్ ఎరువులు వినియోగిస్తారని అంచనా. ఉమ్మడి జిల్లాలో వాడకం 2.21లక్షల టన్నుల వాడకం అంటే 22.10 లక్షల క్వింటాళ్లు అనగా 44.20 లక్షల బస్తాలు అన్న మాట. బస్తాకు సగటున రూ.150 చొప్పున పెరుగుదల చూసుకున్నా మొత్తం కాంప్లెక్స్ ఎరువుల వినియోగం వల్ల ఉమ్మడి జిల్లా రైతులపై 66.30 కోట్లు అదనపు భారం పడుతుంది. పొటాష్ సూర్యాపేట జిల్లాలో సుమారు 2వేల టన్నులు, యాదాద్రిభువనగిరి జిల్లాలో 9వేల టన్నులు, నల్లగొండ జిల్లాలో 7వేల టన్నులు వాడతారని అంచనా. ఉమ్మడి జిల్లాలో 18వేల టన్నుల వాడకం ఉంటే 1.80లక్షల క్వింటాళ్లు అనగా 3.60లక్షల బస్తాలు వాడతారన్నమాట. ఒక్కో బస్తాపై రూ.265 పెరిగితే మొత్తం పొటాష్ వినియోగంతో రైతులపై రూ.9.54లక్షలు అదనంగా భారం పడుతుంది. పొటాష్, కాంప్లెక్స్ ఎరువుల వాడకంపై ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రైతులపై 75.84 కోట్ల అదనపు భారం పడుతుంది.

పెరిగిన ధరలు

ఎరువు రకం	పాత ధర	కొత్త ధర	పెరుగుదల
పొటాష్	1,535	1,800	265
20-20-13 (ఫ్యాక్ట్)	1,300	1,425	125
20-20-13 (గ్రోమోర్)	1,300	1,350	50
20-20-13(పీపీఎల్)	1,300	1,400	100
10-26-26	1,470	1,800	330
12-32-16(ఇఫ్కో)	1,470	1,720	250
16-16-16	1,450	1,600	150
15-15-15-0-9	1,450	1,600	150
16-20-0-13	1,250	1,300	50
24-24-0(మహాధన్)	1,700	1,800	100
20-20-0-13(మహాధన్)	1,350	1,450	100
14-35-14(గ్రోమోర్)	1,700	1,800	100
సింగిల్ సూపర్‌ఫాస్పేట్	580	640	60

గతంలో ఇచ్చిన హామీ ఏమైంది?

● ఆర్డీవోను ప్రశ్నించిన భూనిర్వాసిత మహిళలు ● కొనసాగుతున్న చర్లగూడెం రిజర్వాయర్ నిర్వాసితుల ఆందోళన



ధర్నా వద్ద భూ నిర్వాసితులతో మాట్లాడుతున్న చండూరు ఆర్డీవో శ్రీదేవి

మర్రిగూడ, జూలై 15(ఆంధ్రజ్యోతి): 'పునరావాసం కల్పిస్తామని గతంలో ఇచ్చిన హామీకి అతీగతి లేదు.. పునరావాసంపై మాకు బాండ్ పేపర్ రాసి ఇచ్చి ఇళ్ల నిర్మిస్తామని హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తాం' అని నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని చర్లగూడ రిజర్వాయర్ భూ నిర్వాసిత మహిళలు స్పష్టంచేశారు. డిండి ఎత్తిపోతల పథకంలో చర్లగూడ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన చర్లగూడెం నిర్వాసితులు చర్లగూడెం ప్రాజెక్టు పనులు అడ్డుకొని క్యాంపు కార్యాలయం వద్ద టెంట్‌వేసి మంగళవారం రెండో రోజు ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న చండూరు ఆర్డీవో శ్రీదేవి అక్కడికి చేరుకొని భూ నిర్వాసితులతో మాట్లాడారు. అర్హులైన భూ నిర్వాసితులకు పునరావాసం, ఆర్‌అండ్‌ఆర్ ప్రత్యేక ప్యాకేజీ అందిస్తామన్నారు. పనులు అడ్డుకోవద్దని, సహకరించాలని కోరారు. రెండు నెలల్లోనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ 12 సంవత్సరాలు కావొస్తున్నా అర్హులైన వారికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, పునరావాసం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజుల క్రితం రిజర్వాయర్ వద్దకు చేరుకొని చింతపల్లి మండలం వర్కాల గ్రామ సమీపంలోని సర్వేనెంబర్ 173లో ఉన్న 35 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించారని, అక్కడ ఇళ్ల నిర్మిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని అన్నారు. మా సమస్యలు పరిష్కరించే వరకు పనులు అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఆ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ భూ నిర్వాసితులు అపోహలు చెందకుండా కాస్త గడువు ఇవ్వాలని, పునారావాసం, ఆర్‌అండ్‌ఆర్ ప్రత్యేక ప్యాకేజీ అందించి న్యాయం చేస్తామన్నారు. బాధితులకు ఎంత నచ్చజెప్పినా వినకుండా ధర్నా కొనసాగింది. కార్యక్రమంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్, డీటీ చంద్రశేఖర్. సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ నాయక్, ఇరిగేషన్ ఈఈ రాములునాయక్, డీఈ కాశీం, సీఐ దూది రాజు, ఎస్‌ఐ కృష్ణారెడ్డి, భాధిత భూ నిర్వాసితులు కేశవులు, వల్లపు రాంకోటి, సుగుణమ్మ, మారమ్మ, బడేటి యాదయ్య, మాధాగోని శ్రీను ఉన్నారు.

నిర్వాసితుల వంటా వార్పు

పునరావాసం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని క్యాంపు కార్యాలయం వద్ద మహిళలు వంటవార్పు నిర్వహించారు. చర్లగూడెం రిజర్వాయర్‌లో సర్వం కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన 335 మందికి పునరావాసం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నారన్నారు. సమస్యలు, డిమాండ్లు పరిష్కరించే వరకు దీక్షలో పాల్గొంటామని తెలిపారు. దీక్ష కార్యక్రమంలో సుగుణమ్మ, యాదమ్మ, మారమ్మ, గొప్పమ్మ, రాజమ్మ, వెంకటయ్య, మల్లయ్య ఉన్నారు.

పనులు సమర్థంగా చేపట్టాలి

చర్లగూడెం రిజర్వాయర్ పనులను సమర్థంగా చేపట్టాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చర్లగూడెం రిజర్వాయర్‌లో ముంపు గురైన చర్లగూడెం ముంపు గ్రామ బాధితులకు పునరావాసం కల్పించేందుకు స్థలం సేకరించినట్లు తెలిపారు. బాధితుల వివరాలు జాబితాలకు సంబంధించిన నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. భూభారతి అర్జీలకు ఆగస్టు 14 వరకు పూర్తి చేయాలని తెలిపారు.

క్షేత్రపాలకుడికి నాగవల్లీ దళార్చనలు



క్షేత్రపాలకుడికి హారతి నివేదిస్తున్న అర్చకుడు

యాదగిరిగుట్ట, జూలై 15 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో కొలువుదీరిన క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి మంగళవారం నాగవల్లీ దళార్చనలు, లక్ష్మీనరసింహుడికి నిత్య కల్యాణం, నిత్యార్చనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. కొండపైన విష్ణుపుష్కరిణి వద్ద ఆంజనేయస్వామికి ఆలయంలో అర్చకులు వేద మంత్ర పఠనాలతో పంచామృతాభిషేకం నిర్వహించారు. ప్రధానాలయంలో స్వయంభువులను సుప్రభాత సేవలతో మేల్కొలిపి నిజాభిషేకం, నిత్యార్చనలు, ముఖ మండపంలో సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలు పాంచారాత్రగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. శివాలయంలో పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామికి ముఖ మండపంలోని స్ఫటికమూర్తులకు నిత్య పూజలు, నిత్య రుద్రహవనం శైవాగమన పద్ధతిలో కొనసాగాయి. పాతగుట్ట ఆలయంలో ఆంజనేయస్వామిని పంచామృతాలతో అభిషేకించి ఆకుపూజ నిర్వహించారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ. 12,96,792 ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు.

మఠంపల్లి: సూర్యాపేట జిల్లా మట్టపల్లి లక్ష్మీనరసింహుడి క్షేత్రంలో స్వామి వారి నిత్య కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు భక్తులకు నీరాజనమంత్రపుష్పాలతో మహానివేదన గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయకుమార్, ఈవో సిరికొండనవీన్, అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, కృష్ణామాచార్యులు, రామాచార్యులు, మంగాచార్యులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు అభినందనీయం

● సహకార, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

● డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డికి అవార్డు ప్రదానం



మంత్రి తుమ్మల నుంచి అవార్డు అందుకుంటున్న డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్(డీసీసీబీ) రాష్ట్రంలోనే ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని సహకార, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ ఎక్స్‌రోడ్‌లో ఉన్న నాబార్డు రీజినల్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డికి రాష్ట్ర ఉత్తమ అవార్డు అంద జేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కుంభం శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన సంవత్సర కాలంలోనే నల్లగొండ డీసీసీబీని అభివృద్ధి పథంలో నడిపించడం అభినందనీయమన్నారు. అధికారులు, ఉద్యోగులతో చైర్మన్ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడంతో రూ.3వేల కోట్ల టర్నోవర్‌కు వరకు చేరుకుంటుందన్నారు. డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఉమ్మడి జిల్లాలోని అందరు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహకారంతో బ్యాంకును అభివృద్ధి చేస్తున్నామన్నారు. నల్లగొండ డీసీసీబీని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేలా పాలకవర్గం కృషిచేస్తోందన్నారు. రాష్ట్ర ఉత్తమ అవార్డు అందుకోవడంతో తమపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. బ్యాంకును అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. బ్యాంకు సీఈవో శంకర్రావుకు కూడా అవార్డు అందించారు. ఈ కార్యక్రమంలో అపెక్స్ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రరావు, ఆర్‌సీఎస్ సురేంద్రమోహన్, నాబార్డ్ అధికారి ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

డార్మెటరీ హాల్ ఉన్నా.. లేనట్లే?

● కొండపై బస్టాండ్ ప్రాంగణంలోనే భక్తుల నిద్ర ● ఏడాది కావస్తున్నా రెండోహాల్ తాళం తీయని అధికారులు



గత ఏడాది ప్రారంభించిన డార్మెటరీ హాల్



కొండపైన బస్టాండు ఆవరణలో డార్మెటరీ హాల్

యాదగిరిగుట్ట, జూలై 15(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అంతర్జాతీయ దివ్య క్షేత్రంగా విరాజిల్లుతోంది. భక్తులకు అదేస్థాయిలో సేవలు అందడం లేదు. స్వామివారిని దర్శించుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. వీరి కోసం కొండపైన రెండు డార్మెటరీ హాళ్లు ఉన్నాయి. ఒకటి అందుబాటులోకి రాగా, సుమారు ఏడాది కావస్తున్నా రెండోహాల్‌కు వేసిన తాళం తీయడం లేదు. పాత ఆచారాల పునరుద్ధరణ అని అధికారులు చెబుతున్నా సాధారణ భక్తులను మాత్రం విస్మరించారు. డార్మెటరీహాల్ ఉన్నట్లు అవగాహన లేని సాధారణ భక్తులు ఈనెల 13వ తేదీ(ఆదివారం) బస్టాండ్ ప్రాంగణంలో తాత్కాలిక డార్మెటరీ హాల్ ఎదురుగా భక్తులు రోడ్డుపైనే నిద్రించారు. దేవస్థాన ప్రధాన కార్యాలయం ఎదురుగా తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయం నుంచే బస్సుల రాకపోకలు కొనసాగాయి. భక్తులకు సరైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు కూడా అధికారులు, ఉద్యోగులు, భద్రత, ఎస్పీఎఫ్ సిబ్బంది అందుబాటులో లేరు.

అందుబాటులోకి రాక..

2024 మార్చి 15న భక్తులు నిద్రించేందుకు ఉచిత దర్శనం క్యూలైన్ పక్కన ఒకటో డార్మెటరీ హాల్ ప్రారంభించినా సూచిక బోర్డు ఏర్పాటును విస్మరించారు. రెండో హాల్ అందుబాటులో రాక భక్తులు బస్టాండ్ ప్రాంగణంలో రోడ్ల పక్కనే భక్తులు నిద్రిస్తుండగా కొండపైన ఎక్కడ లాకర్ సౌకర్యం లేక వారి వెంట తెచ్చుకున్న వస్తువులకు భద్రతలేదు. 100 మంది భక్తులు నిద్రించేందుకు అందుబాటులో ఉన్నా డార్మెటరీ హాల్ ఎక్కడ ఉందో తెలియక నిరుపయోగంగా ఉంది. వేర్వేరు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు డార్మెటరీ హాల్ ఎక్కడ ఉందో తెలుసుకోలేకపోతున్నారు. దేవస్థాన ప్రధాన కార్యాలయం ఎదురుగా బస్టాండ్‌లోనే 500మంది నిద్రించేందుకు చుట్టూ ఇనుప కంచె వేసి ప్లాస్టిక్ రేకులతో రెండో డార్మెటరీ సిద్ధం చేశారు. సుమారు ఏడాది కావొస్తున్నా నేటికీ భక్తులకు అందుబాటులోకి రాలేదు. దేవాదాయ కమిషనర్, ఆలయ ఈవో ఎస్. వెంకట్రావు చొరవ చూపి సాధారణ భక్తులకు డార్మెటరీ హాళ్ల అందుబాటులోకి తెచ్చి వాటి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

పెన్షనర్లు 21లోపు ఎస్‌టీవోలో సంతకం చేయాలి

నాగార్జునసాగర్, జూలై15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర డీటీవోల పరిధిలో ఎస్టీఈవోల్లో 75 సంవత్సరాలు పైబడిన పెన్షనర్లు ఫిజికల్ వెరిఫికేషన్ కోసం ఈ నెల 21వ తేదీలోపు సంతకాలు చేయాలని జిల్లా ట్రెజరీ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డీటీవోల పరిధిలో అన్ని ఎస్టీవోల్లో ఉన్న పెన్షనర్లు, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, ఫోన్ నంబరు, పీపీవో ఐడీ జిరాక్స్ ప్రతులు తీసుకురావాలని పేర్కొన్నారు. మార్పులు, చేర్పులు ఉంటే సరిచేసుకోవాలని తెలిపారు. పెన్షనర్‌లు అనారోగ్యంతో కానీ, ఇతర ప్రాంతాల్లో ఉంటే వారి గురించి ఏమి చేయాలో త్వరలో తెలియజేస్తామని పేర్కొన్నారు.

ఆధునికీకరణ ఎప్పుడో?

నిజాంకాలం 1942లో నిర్మించిన డిండి ప్రాజెక్టు ఆధునికీకరణకు నోచుకోలేదు. ప్రాజెక్టుకు ఉన్న రిజర్వాయర్ హెడ్ రెగ్యులేటర్‌కు మూడు షట్టర్లు ఉండగా మధ్య షటర్ నుంచి నిరంతరాయంగా నీరు లీకేజీ అవుతోంది. షటర్ గ్రూ సరిగా కూర్చోకపోవడంతో రబ్బరు సీలు నుంచి నీటి లీకేజీ అవుతుంది. నీటి లీకేజీని అదుపు చేసేందుకు ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. స్పిల్‌వే వియర్ ముందు భాగంలో ఉన్న కంపచెట్లను తొలగించలేదు. దీంతో ప్రాజెక్టు ఓవర్‌ఫ్లో అయ్యే సమయంలో నీరు సాఫీగా వెళ్లడంలేదు.

● ఆంధ్రజ్యోతి, డిండి





CLASSIFIEDS

PLOT FOR SALE

★ 3 గ్రా॥ గోల్డ్ ఉచితం... బోనాలు ఆఫర్ DTCP అప్రూవ్డ్ ప్లాట్లు. EMI 1 గజం రూ॥ 3 వేలు- యాదగిరి గుట్ట @ ఆలేరు ఇల్లు/ కాటేజ్/ గెస్టహౌస్/ ప్లాట్లు ఫోన్: 8500664291 AJH-003279

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

4 Lines CLASSIFIED

NLG+SRPT+YGT (3Dist)

210/-Only

Extra Line 45/- Only

For Ads Contact :

NALGONDA DIST 9985413656 9985413365

SURYAPET DIST 9703618713, 9985401015

YADADRI BHONGIRI DIST 8885995946

నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి

మునుగోడు రూరల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరమని కాంగ్రెస్ మండల నాయకుడు చెరుపల్లి వెంకన్న, మాజీ ఎంపీటీసీ చెరుకు కృష్ణయ్య అన్నారు.మండలంలోని పలివెల గ్రామంలో 9 మందికి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కాం గ్రెస్ గ్రామ అధ్యక్షుడు బాసరాజు యాదగిరి, ఆనగంటి కృష్ణ, చెరుకు సైదులు, సీహెచ్. నర్సింహా చారి, బత్తుల నాగరాజు, చిలివేరు నర్సింహ రవి ఉన్నారు.

విద్యార్థులకు టై, బెల్ట్ అందజేత

చండూరు రూరల్, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని బంగారిగడ్డ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాతల సహకారంతో టై, బెల్ట్, బ్యాడ్జి షూస్ మంగళవారం మండల విద్యాధికారి సుధాకర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. షూస్ టై , బెల్ట్ కోసం బాబాల యుగేందర్‌రెడ్డి రూ.12 వేలు, మరో దాత రూ.12 వేలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రమాదేవి, నాగమణి, యాదగిరి, పవన్ కుమార్ పాల్గొన్నారు.

మరుగుదొడ్లు పనిచేయవు..తాగునీళ్లు ఉండవు

» సమస్యలకు నిలయంగా చిట్యాల బస్టాండ్ » ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



నిరుపయోగంగా ఉన్న టాయిలెట్

మరుగుదొడ్లు వాడకంలోకి తేవాలని సీపీఐ ఆధ్వర్యంలో ఇటీవల ఆందోళన నిర్వహించారు.

(ఆంధ్రజ్యోతి చిట్యాల) : చిట్యాల బస్టాండ్ సమస్యల నిలయంగా మారింది. పేరుకే బస్టాండ్ తప్పా ప్రయాణికులకు ఉండాల్సిన కనీస వసతులు కరువయ్యాయి. బస్టాండ్‌లో మరుగుదొడ్లు పనిచేయవు, తాగునీళ్లు ఉండవు. దీంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులు వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే చిట్యాల బస్టాండ్‌లో మరుగుదొడ్లు పని చేయక చాలరోజులు గడుస్తున్నా అవి పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ఆరుబయట మూత్రవిసర్జన చేయ డం వల్ల బస్టాండ్ ప్రాంతమంతా కంపుకొడుతుంది. ఏళ్ల తరబడి దానిని పట్టించుకోవడం లేదు. బస్టాండ్‌లో అన్ని బస్సులు ఆగడం లేద ని ప్రయాణికులు వాపోతున్నారు. బస్సు ఎక్కడానికి రోడ్డు పైనే నిలబడాల్సి వస్తుందన్నారు. అన్నిరకాల బస్సులు బస్టాండ్‌లో నిలపాలని, మరుగుదొడ్ల సౌకర్యం, మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు వీధీ దీపాలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్టాండ్‌లోని

సౌకర్యాలు కల్పించాలి..



బస్టాండ్‌లో మరుగుదొడ్ల సౌకర్యం, మంచినీటి సౌకర్యం కల్పించాలి. బస్టాండ్‌లోకి అన్ని బస్సులు వచ్చే విధంగా అధికారులు చూడాలి. జాతీయ రహదారిపై బస్టాండ్ ఉండడంతో నిత్యం వందలాది మంది ప్రయాణికులు వస్తుంటారు.

- ఎస్‌కే షరీఫ్, సీపీఐ పట్టణ కార్యదర్శి

అసంపూర్తిగా సర్వీసు రోడ్ల నిర్మాణం

» నెల రోజులుగా నిలిచిన పనులు
» త్వరగా పూర్తి చేయాలని ప్రయాణికులు వేడుకోలు


జాతీయ రహదారి వెంట ఇనుపాముల గ్రామంలో నిలిచిన సర్వీసు రోడ్డు నిర్మాణ పనులు

కేతేపల్లి, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇనుపాముల వద్ద 65వ నంబరు జాతీయ రహదారిపై బ్లాక్‌స్పాట్‌గా గుర్తించిన ప్రాంతంలో చేపట్టిన సర్వీసు రోడ్ల నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. నాటి 9వ నంబరు జాతీయ రహదారిని నాలుగు లేన్ల రహదారిగా విస్తరించినప్పుడు ఇనుపాముల గ్రామ శివారులోని మల్లన్నగుట్ట వద్ద యూటర్న్ కోసం జంక్షన్ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత బస్ స్టేజీ వద్ద అండర్‌పాస్ వంతెన నిర్మించాక అండర్ పాస్ నుంచి హైవేకు ఇరువైపులా హైదరాబాద్ వైపు వంద మీటర్ల మేర మాత్రమే సర్వీసు రోడ్లు నిర్మించారు. దీంతో విజయవాడ వైపు వెళ్లే మార్గంలో మల్లన్నగుట్ట వద్ద గల యూటర్న్ జంక్షన్ వరకు హైవేకు ఇరువైపులా సర్వీసు రోడ్డు లేక గ్రామం నుంచి వెళ్లే రైతులు, పశువులు, గొర్రెలు, మేకల కాపరులతో పాటు ఇక్కడ నుంచి నకిరేకల్, తిప్పర్తి, వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల్లోని దాదాపు 20కిపైగా గ్రామాలకు వెళ్లేవారు దశాబ్దానికిపైగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సర్వీసు రోడ్డు లేకపోవడంతో పన్నెండేళ్లుగా ఇనుపాముల గ్రామస్థులతో పాటు పలువురు వాహనదారులు హైవేపై రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తూ ప్రమాదాలబారినపడిన ఘటనలు అనేకం ఉన్నాయి.

హైదరాబాద్-విజయవాడ మధ్య ప్రధాన రహదారిగా ఉన్న జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరిగే బ్లాక్‌స్పాట్‌లలో ఎన్‌హెచ్‌ఏఐ గతేడాది ప్రమాదాల నివారణకు చేపట్టిన చర్యల్లో భాగంగా ఇనుపాముల గ్రా మం వద్ద బ్లాక్‌స్పాట్‌గా గుర్తించిన ప్రాంతంలో సర్వీసు రోడ్ల నిర్మాణానికి ఆమోదం దక్కింది. ఈ క్రమంలో ప్రస్తుతం విజయవాడ వైపు వెళ్లే మార్గానికి కుడి వైపున మల్లన్నగుట్ట వరకు, ఎడమ వైపున గల హెచ్‌పీ పెట్రోల్ బంకు వరకు 18 అడుగుల వెడల్పు 1.2 కి.మీ.పొడవుతో సర్వీసు రోడ్ల నిర్మాణానికి ఎన్‌హెచ్‌ఏఐ రూ.6 కోట్లు మంజూరు చేసింది. ఇందులో ఇనుపాముల బస్‌స్టేజీ వద్ద నిర్మించిన అండర్ పాసింగ్ వంతెన నుంచి విజయవాడ వైపునకు వంద మీటర్ల మేర గతంలో నిర్మించిన కొద్ది పాటి సర్వీసు రోడ్డు పొడిగింపుగా 18 అడుగుల వెడ ల్పు 1.2 కిలో మీటర్ల పొడవుతో గ్రామ శివారులోని మల్లన్నగుట్ట వరకు హైవేకు ఇరువైపులా సర్వీసు రోడ్లను నూతనంగా నిర్మించాల్సి ఉంది. ఈ పనుల నిర్వహణకు టెండర్లు దక్కించుకున్న హర్యానాకు చెందిన ఆర్‌కేసీ సంస్థ గతేడాది నవంబరులో పనులను ప్రారంభించింది. ఇందులో భాంగా హైవేకు ఇరువైపులా మల్లన్నగుట్ట వరకు గల కంపచెట్లు, బండరాళ్లను తొలగించి గంతలమయంగా ఉన్న మట్టిరోడ్డును యంత్రాల సాయంతో చదును చేసి కొంతవరకు బీటీ, మరికొంత కంకరతో రోడ్డు వేశారు. అవసరమైన మేర వంతెనలు, డ్రైనేజీ పనులు సైతం చేపట్టారు. కానీ నెల రోజులుగా సర్వీసు రోడ్డు నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. సంబంధిత అధికారులు స్పందించి సర్వీసు రోడ్ల పనులు వెంటనే పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

పనులు పూర్తి చేయిస్తాం

పనులు దక్కించుకున్న కాంట్రాక్టు సంస్థ ఇతర ప్రాంతాల్లోని ప్రధానమైన పనుల్లో నిమగ్నమవడంతో తాత్కాలికంగా పనులు నిలిచాయి. ఇప్పటికే కాంట్రాక్టు సంస్థతో మాట్లాడాం. త్వరలో పనులు చేపట్టి పూర్తి చేస్తామని తెలిపారు.

- సతీష్, ఎన్‌హెచ్‌ఏఐ ప్రతినిధి

కేజీబీవీలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

కనగల్, జూలై 15, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పీఆర్‌టీయూ జిల్లా నాయకుడు కాలం నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆసంఘం నాయకులు మంగళవారం సభ్యత్వాల నమోదును చేపట్టారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులకు సభ్యత్వ రశీదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ త్వరలోనే టీచర్ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డిని కలుస్తామన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మం డల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ఏమిరెడ్డి సైదిరెడ్డి, కేశవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి సంఘం నాయకులు వెంకట్‌రెడ్డి, బచ్చు మురళి,మురళీమోహన్‌రెడ్డి, శివకుమార్, ఎస్‌ఓ స్వప్న తదితరులున్నారు.

వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలి


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

నల్లగొండ టౌన్, జూలై 15 (ఆంధ్రజ్యోతి) :హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆగస్టు 3వ తేదీన నిర్వహించే వైశ్య రాజకీయ రణభేరి సభను విజయవంతం చేయాలని వైశ్య వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ కోరారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం భవనంలో మంగళవారం రణభేరికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కాచం సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం రణభేరి నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని మండలాల నుంచి ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. జనాభా ప్రాతిపదికన వైశ్యులకు అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గౌరవ సలహాదారుడు కోటగిరి దైవాదీనం, బుక్కా ఈశ్వరయ్య, సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నాంపల్లి భాగ్యలక్ష్మి, సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి నాళ్ల వెంకటేశ్వర్లు, యామమురళి, పట్టణ అధ్యక్షుడు రేపాల భద్రాద్రి రాములు, ఓరుగంటి చాణిక్య, కొత్తమాసు ప్రభాకర్, ఉప్పల కోటయ్య, కాసం శేఖర్, సోమ చంద్రశేఖర్, కాసం శోభారాణి, గిరి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తోడ్పడాలి


అందజేసిన బ్యాగులతో విద్యార్థులు, చిత్రంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

చిట్యాలరూరల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని వనిపాకల జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనయ్య చారి అన్నారు. చిట్యాలకు చెందిన లయోలా ఉన్నత పాఠశాలలో 2007-08 బ్యాచ్ 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మండలంలోని వనిపాకలజడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు బ్యాగులు బహూకరించారు. కార్యక్రమంలో సయ్యద్ ఇమ్రాన్, ఏనుగు రామకృష్ణారెడ్డి, బోయ సురేష్, బొప్పని లవకుమార్, యాస రాజశేఖర్ రెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు. .

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి అమానుషం

శాలిగౌరారం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడి అమానుషమని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీసీ ఉద్యమకారుడు నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల బీసీ సంఘం నాయకుడు భూపతి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్లన్నపై హత్యాయత్నం, కార్యాలయాన్ని విధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయకంగా ఎదుర్కోవాలి, తేల్చుకోవాలి తప్ప దాడులు చేయడం కాదన్నారు. ఎమ్మెల్సీ కవిత తన అనుచరులను ఉసిగొల్పి దాడి చేయించడం పిరికిపంద చర్య అన్నారు.

అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

» స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సీతారామయ్య


కేజీబీవీలో వివరాలు తెలుసుకుంటున్న డిప్యూటీ కలెక్టర్ సీతారామయ్య

శాలిగౌరారం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారంలోని భవిత కేంద్రంలో, కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి మరమ్మతు పనులను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి సీతారామయ్య పర్యవేక్షించి సత్వరమే పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా భవిత కేంద్రాన్ని కస్తుర్బా గాంధీ గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పనులను పరిశీలించి సంబంధిత అధికారులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల సౌకర్యార్థం అన్ని వసతులను కల్పించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ జహీరుద్దీన్, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎంఈవో మందుల సైదులు, కేజీబీవీ ఎస్‌వో నాగరాణి, ఏఈ వెంకటేశంలు ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

గట్టుప్పల్ : మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్, జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల ప్రత్యేకాధికారి రాజశేఖర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. హాస్టల్‌లోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జె.మాధవరెడ్డి, ఎంఈవో అమృతాదేవి, ఎస్టీ హాస్టల్ వార్డెన్ వీరాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి ఎండీ షఫీలు పాల్గొన్నారు.

దైవానుగ్రహంతో మంచి ఫలితం సాధిస్తాం

» బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్


కార్యక్రమంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

గట్టుప్పల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఏ పనిలోనైనా దైవానుగ్రహంతోనే మంచి ఫలితం వస్తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు .మండలంలోని తేరట్‌పల్లి మార్కండేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం నిర్వ హించిన రఘునందన స్వాముల ఆరాధనోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నో జన్మలకు ఒకసారి మానవ జన్మ వస్తుంది, మానవ జన్మకు సార్థకం కావాలంటే సమాజంలో మంచి పనులు చేసి, సేవా భావంతో ముందుకు వెళుతూ ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలవాలని తెలిపారు. ఎక్కడో పుట్టి ఇక్కడికి వచ్చిన రఘునందన స్వామి భక్తి భావాలతో సేవాభావాన్ని అలవర్చుకొని, శిష్య బృందంతో పాటు ఎందరో ఆప్తులను సంపాదించుకున్నారని వారి సేవలను గుర్తు చేసుకోవాలని సూచించారు. శ్రీ మలయాళ స్వామి ఆశ్రమ పీఠాధిపతులు దయానందగిరి స్వామివారి మంత్రోచ్చారణతో విష్ణు సహస్ర నామ జ్ఞాన యజ్ఞం, గీతా పారాయణంతో పాటు ఆధ్యాత్మిక సభలో సనాతన ధర్మం గురించి మహాత్ములు చేసిన ప్రవచనాలు అలరించాయి. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు నోట్ బుక్స్, మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారం అందజేశారు. విచ్చేసిన పెద్దలకు శాలువాతో సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో శివానంద స్వామి, పాల పవన్ శర్మ, కమిటీ చైర్మన్ తేలుకుంట్ల లక్ష్మయ్య, శివకేశవ ఆలయ చైర్మన్ బీజేయూ రాష్ట్ర కార్యదర్శి వర్కాల యాదగిరి, సత్యనారాయణ, యాదగిరి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ శ్రీశైలం, వెంకటరమణ రెడ్డి అశోక్ పాల్గొన్నారు.

ఆయకట్టుకు నీరిచ్చేదెప్పుడు?

(5వ పేజీ తరువాయి)

పరిధిలోని మరో 99 చెరువులను సైతం నీటితో నింపితే పరిసరాల్లో భూగర్భజలాలు వృద్ధి చెంది నాన్ ఆయకట్టులోనూ సాగుకు కొంత ఊరట దక్కుతుందని రైతులు పేర్కొంటున్నారు. సాగర్, ఏఎమ్మార్పీ ఆయకట్టులో, అదేవిధంగా బోరుబావుల కింద ఇప్పటికే నారుమళ్లు పెంచుతున్న రైతులు వర్షాలు లేక ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల కోసం ఎదురు చూస్తున్నారు. రైతుల విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తక్షణం ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు.

ఏఎమ్మార్పీ నీటిని విడుదల చేయాలి

వర్షాభావ పరిస్థితుల వల్ల బోరుబావి నీరు తక్కువగా వస్తోంది. ఏఎమ్మార్పీ కింద రెండు ఎకరాల్లో వరి సాగుచేస్తున్న. సాగర్‌కు వరద భారీగా వస్తోంది. ఏఎమ్మార్పీ కా ల్వకు నీరు విడుదల చేస్తే మా పంటలకు నీటికొరత ఉండదు. ప్రభుత్వం ఏఎమ్మార్పీ కాల్వకు తక్షణం నీటిని విడుదల చేయాలి.

-రావుల సైదులుగౌడ్, రైతు, గుర్రంపోడు

ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వస్తేనే

నీటివిడుదలపై ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు రాలేదు. సాగర్ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో ఆశాజనకంగానే కొనసాగుతోంది. వరద కొనసాగుతుందని అంచనావేస్తున్నాం. ఎగువన ప్రాజెక్టులన్నీ నిండా యి. వచ్చిన వరద వచ్చినట్లే దిగువకు వస్తోంది. సాగర్ కాల్వలకు నీటి విడుదల చేయడానికి ముందు బోర్డు ద్వారా కేటాయింపులు జరగాల్సి ఉంది. నీటివిడుదలపై రాష్ట్రస్థాయి అధికారుల ఆదేశాల మేరకు నిర్ణయం అమలు చేస్తాం. ఇప్పటివరకు నీటి విడుదలపై ఎలాంటి ఆదేశాలు రాలేదు.

మల్లికార్జునరావు, ఎన్నెస్పీ ఎస్ఈ

ఒకరి నేత్రదానంతో ఇద్దరికి కంటిచూపు


నేత్రాలను క్లబ్ సభ్యులకు అందజేస్తున్న బుచ్చిరెడ్డి కుటుంబసభ్యులు

చిట్యాల, జూలై15,(ఆంధ్రజ్యోతి) : వ్యక్తి మరణాంతరం నేత్రదానం చేయడం వల్ల ఇద్దరికి కంటిచూపును ప్రసాదించవచ్చని లయన్స్‌క్లబ్ ఆఫ్ చిట్యాల ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నర్సింహగౌడ్ అన్నారు. చిట్యాలకు చెందిన దోనూరి బుచ్చిరెడ్డి మంగళవారం మృతిచెందడంతో ఆయన నేత్రాలను కుటుంబసభ్యులు లయన్స్‌క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో దానం చేశారు. ఐఎంఏ వారు నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణాంతరం నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు కంటిచూపు ప్రసాదించిన బుచ్చిరెడ్డి కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ ట్రెజరర్ కోల్లోజు శ్రీకాంత్, బుచ్చిరెడ్డి కుటుంబ సభ్యులు దోనూరి జితేందర్‌రెడ్డి, పావని పాల్గొన్నారు.

భూ ఆక్రమణను అడ్డుకోవాలి

● బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు

తిప్పర్తి, జూలై 15(ఆంధ్రజ్యోతి) : భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకోవాలని చూస్తున్న వారిని అడ్డుకొని భూమి యజమానికి రక్షణ కల్పించాలని నల్లగొండ బీసీ సంఘం అధ్యక్షుడు చక్రహరి రామరాజు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. మండలంలోని సిలార్‌మియాగూడెం గ్రామానికి చెందిన చొల్లేటి రమేష్ తండ్రి నర్సింహచారి అదే గ్రామంలోని సర్వే నెంబరు 518, 519 రెండు సర్వే నంబర్లలో కలిపి 3-13 గుంటల ఉండగా 50 ఏళ్లుగా సదరు రైతు సాగు చేసుకుంటూనే ఉన్నట్లు తెలిపారు. సదరు భూమికి ధరణి పాస్ పుస్తకం కూడా కలదు. అయితే అదే గ్రామానికి చెందిన యర్రమాద వెంకట్‌రెడ్డి విశ్రాంత డీఎస్పీ అదే సర్వే నంబర్‌లో తనకు భూమి ఉందంటూ సోమవారం రాత్రి కొంతమంది బిహార్ వ్యక్తులను తీసుకువచ్చి ఇనుప కంచెను తీసి సంగం భూమిని కబ్జా చేసుకునేందుకు భయభ్రాంతులకు గురి చేశారన్నారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న పెట్రోలింగ్ పోలీసులు రాత్రి సమయంలో ఇక్కడ ఏం చేస్తున్నారని అడగడంతో కొందరు పారిపోగా 10 మందికి పైగా బిహార్ వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించినట్లు బాధితుడు చొల్లేటి రమేష్ తెలిపారు. ఈ సమస్యపై రెండు రోజుల క్రితం నల్లగొండ డీఎస్పీకి వినతి పత్రం అందజేసినట్లు చెప్పారు. మరోసారి తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. సమావేశంలో తిప్పర్తి, సిలార్‌మియాగూడెం గ్రామస్థులు కట్టా లచ్చిరెడ్డి, చెరువెల్లి పాపయ్య, సిరసవాడ భిక్షం, కాసోజు విశ్వనాథం, కేశబోయిన శంకర్, సీతారాములు, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటుకు వెలిమినేడు పీఏసీఎస్ ఎంపిక

చిట్యాలరూరల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): రైతు ఉత్పత్తిదారుల సంస్థను (ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్) ఏర్పాటు చేసేందుకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ(ఎన్‌సీడీసీ) వెలిమినేడు పీఏసీఎస్‌ను ఎంపిక చేసింది. ఇందుకు ఎన్‌సీడీసీ తొలివిడతగా సంస్థ ఏర్పాటుకు రూ. 3.16 లక్షలను మంజూరు చేసింది. దానికి సంబంధించిన చెక్కును హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మ ల నాగేశ్వరరావు హాజరై చెక్కులను చైర్మన్ రఘుమారెడ్డికు అందజేశారు. కార్యక్రమంలో చెక్కును పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డికి ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. మంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించి పలువురికి చెక్కులు పంపిణీ చేసి వెళ్లిన అనంతరం కుంభం శ్రీనివాస్‌రెడ్డి చెక్కును రఘుమారెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో డీసీఓ పత్యానాయక్, సీఈఓ రాజిరెడ్డి పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం


మాట్లాడుతున్న సలీం

నల్లగొండ రూరల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ పట్టణం లో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా కొనసాగుతోందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ఆరోపించారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇళ్లు ఉన్న చోట పనులు చేపట్టకుండా రియల్ ఎస్టేట్ వ్యాపార అభివృద్ధి కోసం ఖాళీ ప్లాట్ల దగ్గర డ్రైనేజీ పనులు ఎక్కువగా సాగుతున్నాయని విమర్శించారు. 20 ఏళ్ల క్రితం మొదటి విడత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో పైప్‌లైన్లు వేసి సివరేజ్ ప్లాంట్ నిర్మించకుండా వదిలిపెట్టారని తెలిపారు. దీంతో రూ. కోట్ల ప్రజాధనం దుర్వినియోగం కావడమే కాకుండా మ్యానుహోల్స్ పొంగి మురుగు నీరు బయటకి వచ్చిందన్నారు. రెండో విడత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కవర్ గాని ప్రాంతాల్లో పనులు చేస్తామని నిధులు మంజూరు చేసి ప్రజ లు నివాసం ఉన్న పానగల్లు, పెద్దబండ, విలీన గ్రామపంచాయతీలో పనులు చేయకుండా ఖాళీ ప్లాట్ల దగ్గర పనులు చేపట్టడం రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే అని అన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున రోడ్ల వెంట చెత్తాచెదారం, మురుగుగుంతలు లేకుండా చూడాలని కోరారు.

ముందుకు సాగదాయె!

(5వ పేజీ తరువాయి)

పూర్తిగా ఎండిపోయాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. తలసరి రెండు ఎకరాలకు నారు విత్తుకుంటే అది ఎండిపోయి ఒక్కో రైతుకు రూ.4వేల వరకు నష్టపోయారు.

మందులు వేసినా ఎదుగుదల లేదు

బోర్ల ద్వారా తరచూ నారుమళ్లకు నీరు పెడుతున్నా మొలకల్లో ఎదుగుదల లేదని రైతులు వాపోతున్నారు. రెండు దఫాలుగా డీఏపీ, జింక్, యూరియా ఎరువులు వాడుతున్నా ఫలితం కనిపించడంలేదంటున్నారు. ఆకుపచ్చ రంగు నుంచి మొక్కలు పసుపు రంగులోకి మారి వేర్ల వరకు ఎండిపోతున్నాయి. సాగర్‌కు ఎగువ నుంచి వస్తున్న వరదతో ప్రాజెక్టు నీటిమట్టం 557 అడుగులకు చేరింది. ఏ సమయంలోనైనా ఆయకట్టుకు నీరు విడుదల చేసే అవకాశం ఉందనే ఆశతో నాట్లు వేయవచ్చని రైతులు భావించగా, ప్రతికూల పరిస్థితుల్లో నారుమడులు పెంచేందుకు రెండోసారి విత్తనాలు చల్లుతున్నారు.

కూరగాయాల సాగూ కలిసి రావడం లేదు

నైరుతీ రుతుపవనాల ప్రభావంతో జూన్ మొదటి వారంలో చిరుజల్లులు కురిసినా, గత 40 రోజులుగా చెప్పుకోదగ్గ వర్షాలు లేకపోవడంతో మెట్టపంటలపై తీవ్ర ప్రభావం పడుతోంది. పత్తి పంటకు సైతం అనుకూల పరిస్థితులు లేవు. కూరగాయల సాగు కష్టంగా మారింది. బెండ, బీర, సొర చెట్ల పూతలు నిలువనా రాలి కాత లేదు. ఆకుకూరలు పెరగడం లేదని రైతులు వాపోతున్నారు.

ఎన్ని మందులు చల్లినా నారు బతకడం లేదు



మెట్ట నారు మొలకెత్తిన వారం రోజులకు మొక్క చనిపోవడం మొదలైంది. మూడు సార్లు జింక్ స్ప్రే చేశా. డీఏపీ, యూరియా కలిపి చల్లా. నారు పచ్చబడేందుకు మ్యాక్స్ వేశా. చివరికి గుళికలు కూడా వాడా. విత్తనాలకు రూ.5వేలు, మందులకు సుమారు రూ .1,000 వరకు ఖర్చు చేశా. నారు తెప్పలు తెప్పలుగా చనిపోతూనే ఉంది. చేసేది లేక మొత్తం డ్రమ్ సీడ్ విత్తడానికి భూమిని చదును చేస్తున్న.

నిమ్మల వెంకన్న, రైతు, త్రిపురారం

రోజూ నీరు పెట్టాలి

వర్షాలు లేక వేడికి నారు చనిపోతుంది. నారు చల్లిన ప్రాంతం వరకే నీరు పెట్టడం వల్ల వేడి ఉబ్బలాగా మారి మొలకలు చనిపోవడానికి ఎక్కువ అవకాశం ఉంది. డీఏపీతో జింకు, సాఫ్ పొడిని కలిపి నారులో చల్లి, రోజూ నీరు పెట్టాలి. కొంత ఎక్కువ ప్రాంతం నీరు పారడం వల్ల ఆ ప్రదేశంలో వేడి తగ్గి చల్లగా మారుతుంది.


సైదానాయక్, ఏవో ,మిర్యాలగూడ

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి


ఆందోళన చేస్తున్న కాలనీవాసులు

చిట్యాల, జూలై15, (ఆంధ్రజ్యోతి) : చిట్యాల పట్టణంలోని 10వ వార్డులో ట్రాన్స్‌పార్మర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. మంగళవారం వార్డులో 100 కేవీ ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటు కోసం కట్టిన దిమ్మె వద్ద కాలనీవాసులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా వార్డులో లోవోల్టేజీ సమస్య ఉండగా ఎన్నో పోరా టాలు చేసి మంజూరు చేయించుకున్నట్లు చెప్పారు. ట్రాన్స్‌పార్మర్‌ను ఏర్పాటు చేయడంలో అధి కారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. లోవోల్టేజీతో ఇళ్లలో విద్యుత్తు ఉపకరణాలు పాడవుతున్నాయన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు చికిలంమెట్ల అశోక్, నరాల లక్ష్మీనర్సింహస్వామి, గుండగోని మల్లయ్య, కొత్తకొండ శోభ, ఎర్ర రాధిక, పురం పార్వతమ్మ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 34.5
కనిష్ఠం 24.5
ANDHRAJYOTHY



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	556.60 (224.5548)	63,789	1,650
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	641.48 (3.52)	-	167.79
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	153.541 (18.7319)	-	5,000

చికెన్ ధరలు	లైవ్ : రూ.125	డ్రెస్ : రూ.190	స్కిన్‌లెస్ : రూ.210



ఆయకట్టుకు.. నీరిచ్చేదెప్పుడు?

నాగార్జునసాగర్, ఏఎమ్మార్పీ ఆయకట్టుకు నీటివిడుదల కోసం నల్లగొండ, సూర్యాపేట జిల్లాల రైతాంగం ఎదురుచూస్తోంది. వానాకాలం మొదలై 45 రోజులు గడిచిపోతుండగా, సరైన వర్షాలు లేకపోవడంతో మెట్టపంటలు నీరులేక ఎండిపోతున్నాయి. కృష్ణా నదికి వరద రాక ప్రారంభం కాగా, సాగర్, ఏఎమ్మార్పీ ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల చేస్తే పంటల సాగుకు ధోకాలేదనే ఆనందంలో ఆయకట్టు రైతులు ఉన్నారు. అయితే నీటి విడుదలపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోకపోవడంపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)

- ఇప్పటికే నారుమళ్లు సిద్ధం చేసుకున్న రైతులు
- సాగర్ నీటి కేటాయింపులపై నిర్ణయం తీసుకోని కేఆర్‌ఎంబీ
- త్వరగా నీటిని విడుదల చేయాలని కోరుతున్న ఆయకట్టు రైతులు

సాగర్ ప్రాజెక్టులో ఇప్పటికే 556 అడుగుల మట్టానికి నీరు చేరగా, 312 టీఎంసీల పూర్తిస్థాయి నిల్వ సామర్థ్యానికి 225 టీఎంసీల నీరు ఉంది. వరద కొనసాగుతూనే ఉన్నందున సాగర్, ఏఎమ్మార్పీ ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తే పంటల సాగు మొదలవుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ విషయమై కేఆర్‌ఎంబీ, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

కేఆర్‌ఎంబీ నీటి కేటాయింపులు పూర్తయితేనే..

నాగార్జునసాగర్ ఉమ్మడి ప్రాజెక్టు కావడంతో ఇక్కడ నదీజలాలను రెండు కాల్వల ద్వారా రెండు రాష్ట్రాల అవసరాలను, ఉన్న నీటిని పరిగణనలోకి తీసుకొని సీజన్‌లో ఎన్ని టీఎంసీలు అనే అంశాన్ని కేఆర్‌ఎంబీ (కృష్ణానదీ యాజమాన్యబోర్డు) కేటాయిస్తుంది. ఏటా ఆగస్టు మొదటివారం నుంచి ఆయకట్టుకు నీటివిడుదల చేస్తుండడంతో ఈ ఏడాది ప్రాజెక్టుకు ముందస్తుగా నీరొస్తున్నా, అధికారులు నీటి విడుదలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కేఆర్‌ఎంబీ సైతం నీటి కేటాయింపులపై ఈ వారంలో నిర్ణయం తీసుకుంటే, దానికి అనుగుణంగా కాల్వలకు నీరిచ్చే తేదీలను రాష్ట్ర నీటిపారుదలశాఖ ఖరారు చేస్తుంది. అయితే ఈసారి ముందస్తుగానే నీటిని విడుదల చేయాలని కోరుతున్న రైతాంగం, నీటివిడుదలకు కేఆర్‌ఎంబీపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని డిమాండ్ చేస్తోంది. హైదరాబాద్ తాగునీటి అవసరాలకు కేటాయించే నీటితో పాటు, నాగార్జునసాగర్ ఎడమ కాల్వ కింద ఆయకట్టుకు, అదే విధంగా ఏఎమ్మార్పీ ఆయకట్టుకు ఇతర ఎత్తిపోతల పథకాలకు నీటి అవసరాలను పరిగణ నలోకి తీసుకొని ఆ మేరకు తెలంగాణకు నీటి కేటాయింపులు ఉంటాయని అధికారులు చెబుతున్నారు.

భూగర్భజలాలకు ఉపయుక్తం..

నాగార్జునసాగర్ ఎడమకాల్వకు, అదేవిధంగా సాగర్ బ్యాక్ వాటర్ ఆధారిత ఏఎమ్మార్పీ కాల్వలకు నీటిని విడుదల చేస్తే ఆయకట్టులోని నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లోని సుమారు 5లక్షల ఎకరాలకు, అదేవిధంగా ఏఎమ్మార్పీ కింద సాగయ్యే నల్లగొండ జిల్లాలోని 2.20లక్షల ఎకరాల సాగునీటి భరోసా లభిస్తుంది. అదేవిధంగా ఏఎమ్మార్పీ

- మిగతా 8వ పేజీలో...

ముందుకు సాగదాయె!

- వానాకాలం పంటలకు ప్రతికూలం
- ఎండిపోతున్న వరి నారుమళ్లు



మిర్యాలగూడ మండలం గూడూరులో ఎరువు వాడినా గడ్డిలా వాడిపోతున్న వరి నారు

మిర్యాలగూడ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): వానాకాలం పంటలకు ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యాయి. మబ్బుల చాటున వరుణుడు వర్షింకపోవడంతో రైతులు దిగాలుపడుతున్నారు. వరి విత్తనాలు మొలకెత్తకుండా కుళ్లిపోతుండగా, మొలిచిన నారు ఎండకు ఎండి గడ్డిలా మారుతోంది. బోరు బావుల కింద నాటిన వరి పైర్లలో ఎదుగుదల లేక కొసలు ఎర్రబారి పచ్చబడి ఎండిపోతున్నాయి. ఇప్పటికే ఆయకట్టులో సుమారు 1.50లక్షల ఎకరాల్లో రైతులు వరి నార్లు పోయగా, వాటిలో 80శాతానికిపైగా ఎండి నాటుకు పనికి రాకుండా పోతున్నాయి. ఉష్ణోగ్రతలు 36 నుంచి 38 డిగ్రీల వరకు నమోదవుతూ ఎండాకాలాన్ని తలపిస్తుండగా, మొక్క ఎదుగుదల లేకుండా పోయింది. మరోవైపు భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతుండటంతో బోర్లు ఆగి ఆగి పోస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లక్ష ఎకరాల్లో ఎండిన నార్లు...

వానాకాలంలో జిల్లా వ్యాప్తంగా సుమారు 5.30 లక్షల ఎకరాల్లో వరి సాగుకు రైతులు సిద్ధమవగా, నీటి వసతి ఉన్న రైతులు సుమారు 1.50లక్షల ఎకరాల్లో నారుమడులు పోశారు. సాగర్ ఎడమకాల్వ పరిధిలోని నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో బోరుబావుల కింద రైతులు నారుపోశారు. 10 కిలోల విత్తన బ్యాగును రూ.750 నుంచి రూ.1,000 వరకు కొనుగోలు చేసి రెండు ఎకరాలకు మూడు సంచుల చొప్పున విత్తనాలు చల్లారు. వానాకాలంలో తరచూ వర్షాలు కురుస్తాయనే ఆశతో మెట్టనార్లు పోశారు. వర్షాలు కురుస్తాయనే ఆశతో నారుమడులను వారం పది రోజులు నీటితో తడపకుండా వదిలేయడంతో మట్టిపైన పడిన విత్తనాలను పక్షులు తినగా, భూమి లోపల ఉన్న గింజలు వేడికి నల్లబడి మొలకెత్తకుండా కుళ్లిపోయాయి. ముందస్తుగా కొందరు నారుమడులను తడపడంతో మొలిచిన మొలకలు ఎండవేడిమికి వాడుముఖం పట్టాయి. హోరున వీస్తున్న గాలితో నారు ఆకులు రెండుగా చీలి

- మిగతా 8వ పేజీలో...

కమ్యూనిజాన్ని అంతం చేయాలని కుట్ర



జిల్లా మహాసభలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

- 42శాతం రిజర్వేషన్ల అమలుపై కేంద్రంపై ఒత్తిడి తేవాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

దేవరకొండ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): దేశంలో కమ్యూనిజాన్ని అంతం చేసేందుకు ప్రధాని నరేంద్రమోదీ కుట్ర చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం దేవరకొండలో జరుగుతున్న సీపీఐ జిల్లా 23వ మహాసభలో ఆయన పాల్గొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా సమస్యలపై ప్రజలపక్షాన సీపీఐ వందేళ్లుగా పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. దేశ సంపదను, ప్రభుత్వ ఆస్తులను అదానీ, అంబానీ, కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేసేందుకు కేంద్రం కుట్రపన్నుతోందని విమర్శించారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలోకి వచ్చి కమ్యూనిస్టు పార్టీలతో కలిసి పోరాడాలన్నారు. కమ్యూనిస్టుల బలం రోజురోజుకూ పెరిగిపోతోందని, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో 30కోట్ల మంది కార్మికులు పాల్గొన్నారని గుర్తుచేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదం తెలిపిందని, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సాధించుకోవాలని కోరారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభల్లో చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్ మినహా కలిసివచ్చే పార్టీలతో కలిసి పోటీ చేస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఎస్‌ఎల్‌బీసీ సొరంగమార్గం, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులకు కాలపరిమితి నిర్ణయించి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. నదీ జలాల్లో రాష్ట్ర వాటాను తేల్చాలన్నారు. సమావేశంలో నాయకులు పల్లా నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు, ఉజ్జిని రత్నాకర్‌రావు, మల్లేపల్లి ఆదిరెడ్డి, పల్లా దేవేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

జిల్లా కార్యదర్శిగా సత్యం ఎన్నిక

సీపీఐ జిల్లా కార్యదర్శిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా సహాయకార్యదర్శులుగా పల్లా దేవేందర్‌రెడ్డి, ఎల్.శ్రవణ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



గుర్రంపోడు భవిత కేంద్రంలో విద్యార్థితో ముచ్చటిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

గుర్రంపోడు, జూలై 15(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, సంబంధిత అధికారులు ప్రత్యేక శద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం గుర్రంపోడు మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. వంటగదిని, డైనింగ్, పాఠశాల ఆవరణను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు గణితంపై ప్రశ్నలు అడిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే భోజనంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కేజీబీవీ ప్రత్యేకాధికారి విజయశ్రీని ఆదేశించారు. భోజనం, పారిశుధ్య లోపంతో విద్యార్థులకు ఇబ్బందులు కలిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకు ముందు భవిత కేంద్రాన్ని సందర్శించి ఇటీవల ప్రభుత్వం సరఫరా చేసిన ఆట వస్తువులు, ఇతర సామగ్రిని పరిశీలించారు. అనంతరం గుర్రంపోడు తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తుల వివరాలను పరిశీలించారు. భూభారతి దరఖాస్తులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రమణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి అనంతరెడ్డి, డీఈవో భిక్షపతి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మంజుల, ఎంఈవో నోముల యాదగిరి ఉన్నారు.

వ్యాపారాల ద్వారా మహిళలకు ఆర్థిక సాధికారత

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ టౌన్): మహిళలు చిన్న వృత్తి వ్యాపారాల ద్వారా ఆర్థిక సాధికారత సాధించవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అందుకు ప్రభుత్వం, బ్యాంకులు చేయూతనిస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంగళవారం జిల్లా పరిశ్రమలశాఖ ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న మధ్య తరహా వ్యాపారాల, సంస్థల ఏర్పాటుపై స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు నల్లగొండ మునిసిపాలిటీలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సును కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆత్మస్థైర్యంతో మంచి ఆలోచన, పెట్టుబడి, నిబద్ధతతో వ్యాపారాలు ఏర్పాటు చేసి సమాజంలో పెద్ద వ్యాపారవేత్తలుగా రాణించవచ్చన్నారు. ఎంఎస్‌ఎంఈ, ముద్ర లోన్లు, పీఎంఈజీపీ కింద వివిధ రకాల వ్యాపారాలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. ప్రభుత్వ సాయంతోపాటు బ్యాంకులు సైతం పెట్టుబడి రుణాలు మంజూరు చేస్తాయన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వరరావు, మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ, లాకాలేజీల ఏర్పాటే

చిరకాల కోరిక

- సీఎం సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు యత్నం
- మంత్రి కోమటిరెడ్డి

6

నల్లగొండ రూరల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): నల్లగొండలో ఫార్మసీ, న్యాయ కళాశాలను ఏర్పాటుచేయించడమే తన చిరకాల కోరిక అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఎంజీ యూనివర్శిటీలో మౌలిక సదుపాయాల కోసం రూ.60.22కోట్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

ఎరువు భారం..

సాగు దూరం

- ఎరువుల ధరలు రూ.50 నుంచి 330 పెరుగుదల
- ఉమ్మడి జిల్లా రైతులపై రూ.75.84 కోట్ల అదనపు భారం

7

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న పెన్షనర్లు

నల్లగొండ టౌన్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ అసోసియేషన్ (టాప్రా) జిల్లా ప్రధానకార్యదర్శి పందిరి శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. ఆలిండియా కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సమస్యలు పరిష్కారంపై టాప్రా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేసి కలెక్టరేట్ ఏవో మోతీలాల్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్‌కోడ్ చట్టాన్ని, సీపీఎస్‌ను రద్దుచేయాలని, ఓపీఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఐదేళ్లకు ఉద్యోగులతో పాటు పెన్షనర్లకు పీఆర్సీ అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా డీఆర్‌లు ఇవ్వాలన్నారు. అన్ని ఆస్పత్రుల్లో క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ కల్పించాలని కోరారు. సీనియర్ సిటిజన్స్‌కు బస్సు, రైలు, విమాన ప్రయాణాల్లో రాయితీని పునరుద్ధరించాలన్నారు. కమ్యూటేషన్ పీరియడ్ 11 ఏళ్లకు తగ్గించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్, కోశాధికారి ఎండీ.అబ్దుల్ ఖాదర్, డివిజన్ కమిటీ కార్యదర్శి గుండాల భిక్షమయ్య, కే.రాఫెల్, రాపోలు వెంకటేశం, మదనయ్య, అంజయ్య, దేవచిత్తం, తదితరులు పాల్గొన్నారు.



ఆ ఊరితో అనుబంధం..

ఆత్మీయత.. ఇక జ్ఞాపకాలే

- చర్లగూడెం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న నర్సిరెడ్డిగూడెం గ్రామం
- పూర్తికావొచ్చిన రిజర్వాయర్ పనులు
- గ్రామాన్ని ఖాళీచేయిస్తున్న అధికారులు
- అనుబంధాలను వదిలి భారంగా ఊరొదిలి వెళ్తున్న గ్రామస్థులు

6

కాంగ్రెస్ ప్రజాస్వామ్య సెక్యులర్ పార్టీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్

ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్

నల్లగొండ టౌన్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రజాస్వామ్య సెక్యులర్ పార్టీ అని ఎమ్మెల్సీ, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. బీజేపీ మతతత్వ పార్టీ అని, మైనార్టీలపై దాడులు చేస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ పేద ప్రజలకు చేసిందేమీ లేదని, ప్రజలు ఆ పార్టీని నమ్మడం లేదన్నారు. నల్లగొండలోని దర్గా ఘాట్ రోడ్డుపై రాజకీయాలు చేయవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేసి రాజకీయంగా ప్రాధాన్యం కల్పిస్తోందన్నారు. అందులో భాగంగానే పార్టీ సీనియర్ నేత డాక్టర్ హఫీజ్‌ఖాన్‌కు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అధిష్ఠానం అవకాశం కల్పించిందన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కోమటిరెడ్డి ప్రజాప్రతినిధిగా గెలిచాక నల్లగొండలో ప్రశాంత వాతావరణం నెలకొందన్నారు. ఇటీవల కొంతమంది మతం, కులం పేరుతో ప్రజల మధ్య ఘర్షణలు పెట్టాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

ఇప్పటికైనా ఘాట్ రోడ్డు పై రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన ఎం.ఏ.హఫీజ్‌ఖాన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు అబ్బగోని రమేష్‌గౌడ్, మహమ్మద్ ఇంతియాజ్ హుస్సేన్, జూ కూరి రమేష్, వంగూరి లక్ష్మయ్య, సమద్, ఇంతియాజ్ అలీ, ఆమేర్, ఇబ్రహీం, డాక్టర్ ఏఏ.ఖాన్, అజ్జు, మహమ్మద్ షరీఫ్, బురాన్ షరీఫ్, హైమద్, ఎంఏ.ఖయ్యూం బాబా, శ్రీనివాస్, భా స్కర్, కిన్నెర అంజి, పోలే జయకుమార్, గాలి నాగరాజు, గాలి రవి, పెరిక అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్థాయికి తగ్గట్టు సీఎం వ్యవహరించాలి

ఎమ్మెల్సీ కోటిరెడ్డి హితవు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

మిర్యాలగూడ, జూలై 15(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డికి స్థాయికి తగిన విధంగా వ్యవహించాలని ఎమ్మెల్సీ కోటిరెడ్డి హితవు పలికారు. మంగళవారం స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆర్థిక పరిస్థితిని విమర్శించే ముందు సీఎం కాకముందు రేవంత్‌రెడ్డికి రూ.10 వేల అప్పుకూడా పుట్టలేదన్న సంగతి గుర్తుంచుకోవాలన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో జరిగిన అధికారిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సభలో సీఎం రాజకీయ విమర్శలు చేయడం అవగాహన లేమిని తెలియజేస్తుందన్నారు. జగదీశ్‌రెడ్డి ఎత్తుగురించి మాట్లాడేటప్పుడు, మీ ఎత్తు గురించి కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని అడిగితే చెబుతారన్నారు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అని ఎద్దేవా చేయడం దుర్మార్గమన్నారు. 60వేల ఉద్యోగాల ఇచ్చినట్లు చెప్పుకోవడానికి సిగ్గుపడాలన్నారు. నోటిఫికేషన్ వే శారా? పరీక్షలు నిర్వహించారా? అని అ న్నారు. బీఆర్‌ఎస్ హయంలో వేసిన కొ లువులను తమ గొప్పగా చెప్పుకోవడాని కి కొంచెమైనా జ్ఞానం ఉండాలన్నారు. కాంగ్రెస్ అడ్డా అని చెప్పుకోవడం సిగ్గుచేటని, 2018లో ఒక్క స్థానానికే పరిమితమైన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. పాలన చేతగాని రేవంత్‌రెడ్డికి సీ ఎం పదవిని ఇచ్చి జాతీయ పార్టీ తన ప్రతిష్ఠను దిగజార్చుకుందన్నారు. సమావేశంలో డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నారాయణ్ అమిత్

ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్

నల్లగొండ (కలెక్టరేట్), జూలై 15 (ఆంధ్రజ్యోతి): నిర్దేశించిన సమయంలోగా వనమహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తిచేయాలని ఇన్‌చార్జి అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎంపీడీవోలతో వారాంతపు సమీక్ష నిర్వహించారు.

సోక్‌పిట్ల నిర్మాణం, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో న్యూట్రీ గార్డెన్ల పెంపకం, మొక్కలకు గుంతలు తవ్వడం, నాటడం, నర్సరీలు చేపట్టడం, స్వచ్ఛభారత్ కింద పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ, ఇందిరమ్మ ఇళ్లలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ, వర్మి కంపోస్టు తదితర అంశాలను ఆయన సమీక్షించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, డీపీవో వెంకయ్య, సంక్షేమ అధికారి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.


నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

హాలియా, జూలై15 (ఆంధ్రజ్యోతి): అనుముల మండలం హజారీగూడెం సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని హాలియా విద్యుత్ ఏఈ ధన్‌రాజ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని హజారీగూడెం, అలీనగర్, చల్మారెడ్డిగూడెం, కొట్టాల, వెంకట్‌నగర్, నాయుడుపాలెం గ్రామాల్లో విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని వివరించారు.

హనుమాన్ చాలీసా మహోత్సవం నేడు

మిర్యాలగూడ టౌన్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని భక్తాంజనేయ స్వామి ఆలయం(శివాలయం వీధి)లో నేడు హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఆషాఢ మాస పూర్వ భాద్ర నక్షత్ర పర్వదినం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి అభిషేకం, సర్వపాప హరణం కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అల్పాహార పంపిణీ ఉంటుందన్నారు.

జ్యోతి హాస్పిటల్ మిర్యాలగూడ
JYOTHI HOSPITAL
100బెడ్స్, సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ (NABH
24/7 అన్ని రకములైన మెడికల్ & సర్జికల్
గ్యాస్ట్రో ఎంట్రాలజీ సూపర్ స్పెషాలిటీ
సేవలు ఇప్పుడు మన మిర్యాలగూడలో అందుబాటులో



- ఎండోస్కోపీ (Endoscopy)
- కొలనోస్కోపీ (Colonoscopy)
- ERCP, EVL, Polypectomy & Banding
- ల్యాప్రోస్కోపీ & ఎండోస్కోపీ ద్వారా చేదు సంచిలో రాళ్ళకు (Gall bladder Stones) చికిత్స
- ల్యాప్రోస్కోపీ హెర్నియా సర్జరీ (Laparoscopic Hernioplasty)
- ల్యాప్రోస్కోపీ ద్వారా అన్ని రకములైన పొట్ట మరియు పేగు క్యాన్సర్‌కు ఆపరేషన్స్ అన్ని వేళలా చేయబడును (Laparoscopic GI Cancer Surgery)
- లివర్ ఫెయిల్యూర్, సిర్రోసిస్, ఫాటీ లివర్‌కు అడ్వాన్స్డ్ మెడికల్ ట్రీట్‌మెంట్ (Liver Failure, Cirrhosis &Fatty Liver)
- అధిక బరువు (Obesity)తో బాధపడుతున్న వారికి మెడికల్ ఎండోస్కోపిక్ & సర్జికల్ ట్రీట్‌మెంట్ (Medical, Intra-Gastric Baloon & Bariatric Surgery)

లేటెస్ట్ 4k ల్యాప్రోస్కోపీ, ఎండోస్కోపీ స్యూట్, మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ & డెడికేటెడ్ 24/7 గ్యాస్ట్రో ICU మా ప్రత్యేకతలు

డా॥ ముప్వ శ్రీ హర్ష MS, FNB
డా॥ ఆదిల్ భాష MD, DrNB

1800-233-1424, 73820 28366, 9440165959

బస్సుల్లేవు..

ఊరికి వెళ్లేదెలా?

● నేటికీ మండలంలో పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాని బస్సు ప్రయాణం



బస్సులు రాని తెట్టెకుంట రోడ్డు

స్వాతంత్ర్యం సిద్ధించి ఎనిమిది దశాబ్దాలు గడుస్తున్నా, నేటికీ పల్లెలకు పూర్తిస్థాయిలో బస్సు ప్రయాణం అందని ద్రాక్షగానే మిగిలింది. ఆయా గ్రామాల ప్రజల ఎదురుచూపులు కలగానే మిగిలిపోతున్నాయి.

(ఆంధ్రజ్యోతి-దామరచర్ల)

దామరచర్ల మండలంలో 35 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో ప్రధాన రోడ్లపై తప్ప మిగిలిన రోడ్లపై ఆర్టీసీ బస్సులు నడపడంలేదు. గతంలో మిర్యాలగూడ నుంచి కొండ్రపోల్ మీదుగా మంగళదుబ్బతండా వరకు బస్సు సౌకర్యం ఉండేది. ఆదాయం రావడం లేదనే కారణంతో ఆ రూట్‌లో బస్సును రద్దు చేశారు. అదేవిధంగా మిర్యాలగూడ నుంచి కొండ్రపోల్ మీదుగా పలు గ్రామపంచాయతీలకు కలుపుతూ దిలావర్‌పూర్ వరకు బస్సు నడపాలని కొంతకాలంగా ప్రజలు కోరుతున్నారు.

ప్రైవేట్ వాహనాల్లోనే..

మారుమూల గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించాలంటే ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. దీంతో వారు చెప్పిన రేట్లను చెల్లించాల్సి వస్తుంది. తమ ప్రాంతంలో ఆర్టీసీ బస్సులు నడిస్తే తమకు ఉపయోగం ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి



గ్రామానికి బస్సు రాకపోవడంతో పట్టణానికి వెళ్లేందుకు ఆటోలు, ఇతర వాహనాలను ఆశ్రయిస్తున్నాం. వాహనదారులు అడిగినంత ముట్టజెప్పాల్సిందే. అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలి.

వీరన్ననాయక్, కొండ్రపోల్

పచ్చని పొదరిల్లు

● నందన వనంగా ఇంటిని తీర్చిదిద్దిన విశ్రాంత అధ్యాపకుడు సుబ్బారావు





పచ్చదనంతో నిండిన ఇల్లు, పక్కన సుబ్బారావు

విద్యావేత్త, మానవ హక్కుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బారావు ఇంటిని నందనవనంగా తీర్చిదిద్ది యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. విశ్రాంత అధ్యాపకుడైన సుబ్బారావుకు తొమ్మిది పదులు నిండగా, చేతికర్ర సాయంతో నడుస్తున్నారు. అయినప్పటికీ నిత్యం మొక్కలకు నీరు పోస్తూ పచ్చదనంపై తనకున్న మమకారాన్ని చాటుతున్నారు. నాలుగు గుంటల ఇంట్లో రెండున్నర గుంటల స్థలాన్ని గ్రీనరీకి కేటాయించి యాభై రకాలకు పైగా మొక్కలను పెంచుతున్నారు. మరో అరకుంట స్థలంలో మినీ గ్రంథాలయాన్ని నిర్వహిస్తుండటం విశేషం.

● మిర్యాలగూడ టౌన్, ఆంధ్రజ్యోతి

వీటీనగర్‌లో నీటికోసం ఇబ్బందులు

చింతపల్లి, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొడకొండ్ల గ్రామపంచాయతీలోని వేంకటేశ్వరనగర్(మాల్)లో నీటి కష్టాలు తప్పడంలేవు. కృష్ణాజలాలు నిత్యం సరఫరా కాకపోవడంతో కాలనీవాసులు నీటికోసం ఆటో ట్యాంకర్‌కు రూ.600 నుంచి రూ.1000 వరకు డబ్బులు ఖర్చు పెట్టి కొనుగోలు చేసుకుంటున్నారు. ప్రభుత్వాలు మారినా, అధికారులు మారినా నీటి సమస్య మాత్రం మారడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేజర్ గ్రామపంచాయతీ వేంకటేశ్వరనగర్‌లో సుమారు 8000 మంది జనాభా నివాసం ఉంటుంది. కృష్ణాజలాలతోపాటు బోరుబావుల నుంచి నీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో నీటి కోసం నిత్యం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి నీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఇంకుడు గుంతల నిర్మాణానికి రూ.44.16లక్షలు

● ఎంపీడీవో శేషగిరి శర్మ



మాట్లాడుతున్న శేషగిరి శర్మ

మిర్యాలగూడ రూరల్, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఇంకుడు గుంతల నిర్మాణానికి రూ.44.16లక్షలు మంజూరైనట్లు ఎంపీడీవో శేషగిరి శర్మ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని 48 గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మురుగునీరు పొంగి పొర్లిపోకుండా, రోడ్లపైకి రాకుండా, పంట పొలాల కాల్వలోకి విడిచిపోకుండా ఇంకుడుగుంతల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. ఒక్కో ఇంకుడుగుంత నిర్మాణం అంచనా విలువ కొలతలను బట్టి సుమారు రూ.92వేలు ఉంటుందని, అందులో 70శాతం స్వచ్ఛభారత్ మిషన్ నిధులు, 15వ ఆర్థిక సంఘం, గ్రామపంచాయతీ నిధుల ద్వారా చెల్లించనున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు అవసరమున్న చోట గుర్తించి సహాయ ఇంజనీర్ పంచాయతీరాజ్ పర్యవేక్షణలో తవ్వించనున్నారన్నారు. త్వరలో నిర్మాణ పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

తుల్జా భవాని ఆలయ నిర్మాణానికి విరాళం



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న గోవింద్‌యాదవ్

పెద్దఅడిశర్లపల్లి, జూలై15(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంగడిపేట తండాలో నూతనంగా నిర్మిస్తున్న తుల్జాభవాని ఆలయ నిర్మాణానికి అంగడిపేట గ్రామానికి చెందిన అగ్రో రైతు సేవా కేంద్రం నిర్వాహకుడు, కాంగ్రెస్ నేత బొల్లు గోవింద్ యాదవ్ రూ.50 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణాలతో ప్రజల్లో భక్తిభావం కలుగుతుందన్నారు. ఆలయ నిర్మాణానికి తనవంతు ఆర్థికసహాయం అందజేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్తలు రమావత్ చిరంజీవి, రమావత్ స్వామి, రమావత్ జగన్‌రామ్, రామ్‌చంద్, మునినాయక్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా రమేష్



బాధ్యతలు స్వీకరిస్తున్న రమేష్

దేవరకొండ, జూలై 15(ఆంధ్రజ్యోతి): దేవరకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపల్‌గా డాక్టర్ సుంకరి రమేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తూ పదోన్నతిపై దేవరకొండ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానన్నారు.

డిండి ఇన్‌చార్జి తహసీల్దార్‌గా శ్రీనివాస్‌గౌడ్



బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌గౌడ్

డిండి, జూలై 15(ఆంధ్రజ్యోతి): డిండి ఇన్‌చార్జి తహసీల్దార్‌గా హనుమంతు శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. దేవరకొండ పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్‌ను ఇన్‌చార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ డిండికి బదిలీ చేశారు. సంవత్సరకాలంగా డిండి తహసీల్దార్‌గా పనిచేస్తున్న అంబటి ఆంజనేయులును నల్లగొండ కలెక్టరేట్‌కు బదిలీచేశారు. ఈ సందర్భంగా హనుమంతు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.

సమాజానికి యువ శక్తి అవసరం

● స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు

దేవరకొండ, జూలై 15(ఆంధ్రజ్యోతి): సమాజానికి యువ శక్తి ఎంతో అవసరమని, దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ అన్నారు. మంగళవారం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ మేర యువభారత్ ఆధ్వర్యంలో ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవాన్ని నిర్వహించారు. గిరిజన డిగ్రీ కళాశాల విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి మాట్లాడారు. యువత సరైన మార్గంలో నడవాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్వేత, స్పోర్ట్స్ అసోసియేషన్‌సభ్యులు శ్రీధర్‌గౌడ్, చక్రపాణి, కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు మెనూ పాటించాలి

● విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి ● ఆర్డీవో రమణారెడ్డి ● వార్డెన్లు, ప్రిన్సిపాళ్లతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రమణారెడ్డి

దేవరకొండ, జూలై 15(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకులాలు, హాస్టళ్లలో ప్రభుత్వం సూచించిన నియమ, నిబంధనల ప్రకారం మెనూ పాటించాలని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి కోరారు. మంగళవారం దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ పరిధిలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్, ప్రభుత్వ వసతిగృహాల వార్డెన్‌లతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని, వంట గదుల్లో శుభ్రత పాటించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను రోజువారీగా తెలుసుకోవాలన్నారు. వార్డెన్లు, ప్రిన్సిపాల్‌లు అందుబాటులో ఉండాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. సమావేశంలో డివిజన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల ప్రిన్సిపల్‌లు, వార్డెన్‌లు పాల్గొన్నారు.

డివైడర్ ఏర్పాటు చేయాలి

దేవరకొండ మండలం కొండభీమనపల్లి, గిరిజనతండా, బొల్లిగుట్టతండా ఎన్‌హెచ్ 167 జాతీయ రహదారి రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయాలని గ్రామస్థులు మంగళవారం దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. రహదారిపై రోజు వేలాది వాహనాలు వెళుతుంటాయని, డివైడర్ లేకపోవడం, అతివేగం కారణంగా తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. దీంతోపాటు మూగజీవాలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందుతున్నాయని జాతీయ రహదారిపై డివైడర్ ఏర్పాటు చేసి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో కొండభీమనపల్లి, గిరిజనగర్ గ్రామాలకు చెందిన ఎర్ర ఆంజనేయులు, బొడ్డుపల్లి సత్యనారాయణ, నాగరాజు, యాదయ్య తదితరులు ఉన్నారు.

టీచర్ల పదోన్నతుల కల్పనకు కృషి



హాలియాలో సభ్యత్వాలు ఇస్తున్న సంఘం బాధ్యులు

● పీఆర్‌టీయూ నేతలు

పెద్దవూర, జూలై 15(ఆంధ్రజ్యోతి): త్వరలో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పీఆర్‌టీయూ నేతలు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈవో తరి రాము అధ్యక్షతన పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదును మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాల సమయంలో మార్పు కోసం ప్రయత్నిస్తున్నామని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాల విడుదలకు, హెల్త్‌కార్డులను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నామిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఇరుమాది పాపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, వడ్లపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, మేదరి దేవేందర్, గవ్వ హిమవంతరెడ్డి, నజీమొద్దిన్, వీరారెడ్డి, లక్ష్మీప్రభ, కళారామ్మూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయం

హాలియా: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ టీఎస్ నిరంతరం కృషి చేస్తుందని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి అన్నారు. మంగళవారం అనుముల మండలం చింతగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని యాచారం, మారేపల్లి, పులిమామిడి, కొత్తపల్లి, చల్మారెడ్డిగూడెం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనుముల, నాయుడుపాలెం, ఇబ్రహీంపేట, శ్రీనాథపురం, పాలెం, రత్నతిరుపతి, ప్రాథమిక పాఠశాలలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంచికంటి మధు, ప్రధాన కార్యదర్శి చెన్ను వెంకట్‌రెడ్డి, కొల్లు శ్రీనివాస్‌రెడ్డి, మందా సైదులురావు, గౌతమ్, నామిరెడ్డి వెంకట్‌రెడ్డి, పెనుగొండ సుబ్బారావు, వేమారెడ్డి, సాజిద్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ఎస్‌ఐ సాయిప్రశాంత్



పోటీలను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ సాయి ప్రశాంత్

హాలియా, జూలై 15(ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని హాలియా ఎస్‌ఐ సాయిప్రశాంత్ అన్నారు. మంగళవారం కబడ్డీ జాతీయ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ జావిద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన బాల బాలికలకు కబడ్డీ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. పోటీల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. అనంతరం పోటీలలో బాలికల విభాగంలో ప్రథమ బహుమతి కస్తూర్బా గాంధీ పాఠశాల, ద్వితీయ బహుమతి మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల, బాలుర విభాగంలో ప్రథమ బహుమతి జడ్పీహెచ్‌ఎస్, ద్వితీయ బహుమతి ఆకాంక్ష హైస్కూల్ విద్యార్థులు గెలుపొందగా వారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జడ్పీహెచ్‌ఎస్ హాలియా ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శైలజ, పీడీ వెంకట్‌రాంరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేష్, చంద్రశేఖర్, రాంబాబు, మంగ్యానాయక్, రమేష్, రవి, అనిల్, చంద్రశేఖర్, రాము, గురుకుల పాఠశాల పీఈటీ కనకదుర్గ, మంగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముందుకు సాగదాయె!

(5వ పేజీ తరువాయి)

పూర్తిగా ఎండిపోయాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. తలసరి రెండు ఎకరాలకు నారు విత్తుకుంటే అది ఎండిపోయి ఒక్కో రైతుకు రూ.4వేల వరకు నష్టపోయారు.


మందులు వేసినా ఎదుగుదల లేదు

బోర్ల ద్వారా తరచూ నారుమళ్లకు నీరు పెడుతున్నా మొలకల్లో ఎదుగుదల లేదని రైతులు వాపోతున్నారు. రెండు దఫాలుగా డీఏపీ, జింక్, యూరియా ఎరువులు వాడుతున్నా ఫలితం కనిపించడంలేదంటున్నారు. ఆకుపచ్చ రంగు నుంచి మొక్కలు పసుపు రంగులోకి మారి వేర్ల వరకు ఎండిపోతున్నాయి. సాగర్‌కు ఎగువ నుంచి వస్తున్న వరదతో ప్రాజెక్టు నీటిమట్టం 557 అడుగులకు చేరింది. ఏ సమయంలోనైనా ఆయకట్టుకు నీరు విడుదల చేసే అవకాశం ఉందనే ఆశతో నాట్లు వేయవచ్చని రైతులు భావించగా, ప్రతికూల పరిస్థితుల్లో నారుమడులు పెంచేందుకు రెండోసారి విత్తనాలు చల్లుతున్నారు.

కూరగాయాల సాగూ కలిసి రావడం లేదు

నైరుతీ రుతుపవనాల ప్రభావంతో జూన్ మొదటి వారంలో చిరుజల్లులు కురిసినా, గత 40 రోజులుగా చెప్పుకోదగ్గ వర్షాలు లేకపోవడంతో మెట్టపంటలపై తీవ్ర ప్రభావం పడుతోంది. పత్తి పంటకు సైతం అనుకూల పరిస్థితులు లేవు. కూరగాయల సాగు కష్టంగా మారింది. బెండ, బీర, సొర చెట్ల పూతలు నిలువనా రాలి కాత లేదు. ఆకు కూరలు పెరగడం లేదని రైతులు వాపోతున్నారు.


ఎన్ని మందులు చల్లినా నారు బతకడం లేదు



మెట్ట నారు మొలకెత్తిన వారం రోజులకు మొక్క చనిపోవడం మొదలైంది. మూడు సార్లు జింక్ స్ప్రే చేశా. డీఏపీ, యూరియా కలిపి చల్లా. నారు పచ్చబడేందుకు మ్యాక్స్ వేశా. చివరికి గుళికలు కూడా వాడా. విత్తనాలకు రూ.5వేలు, మందులకు సుమారు రూ.1,000 వరకు ఖర్చు చేశా. నారు తెప్పలు తెప్పలుగా చనిపోతూనే ఉంది. చేసేది లేక మొత్తం డ్రమ్ సీడ్ విత్తడానికి భూమిని చదును చేస్తున్న.

నిమ్మల వెంకన్న, రైతు, త్రిపురారం

రోజూ నీరు పెట్టాలి



వర్షాలు లేక వేడికి నారు చనిపోతుంది. నారు చల్లిన ప్రాంతం వరకే నీరు పెట్టడం వల్ల వేడి ఉబ్బలాగా మారి మొలకలు చనిపోవడానికి ఎక్కువ అవకాశం ఉంది. డీఏపీతో జింకు, సాఫ్ పొడిని కలిపి నారులో చల్లి, రోజూ నీరు పెట్టాలి. కొంత ఎక్కువ ప్రాంతం నీరు పారడం వల్ల ఆ ప్రదేశంలో వేడి తగ్గి చల్లగా మారుతుంది.

సైదానాయక్, మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారి

పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

● ప్రత్యేకాధికారి కృష్ణవేణి



నిడమనూరులో భవిత కేంద్రంలో చిన్నారులతో మాట్లాడుతున్న కృష్ణవేణి

నిడమనూరు, జూలై 15 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని మండల ప్రత్యేకాధికారి కృష్ణవేణి ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు. మండలకేంద్రంలోని భవిత కేంద్రం, ప్రాథమిక పాఠశాలతోపాటు కేజీబీవీని మంగళవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. భవిత కేంద్రంలో ప్రభుత్వం పంపిణీ చేసే టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను స్టాక్ రిజిస్టర్‌లో ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అనంతరం కేజీబీవీని సందర్శించి వంట చేసే ప్రదేశాన్ని, విద్యార్థినులకు వడ్డించే ప్రదేశాలను పరిశీలించి అపరిశుభ్రంగా ఉండటంతోపాటు ఈగలు, దోమలు కూడా ఉండటంతో అసహనం వ్యక్తంచేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతోపాటు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. సిబ్బందితో సమావేశం నిర్వహించి విధులు సక్రమంగా నిర్వర్తించాలని, విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఈవో లావూరి వెంకన్న, కేజీబీవీ ప్రత్యేకాధికారి పద్మారాణి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కృత్రిమ పాదాల వైద్య శిబిరం 27న

మిర్యాలగూడ టౌన్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): కృత్రిమ పాదాల ఉచిత క్యాంపు ఈ నెల 27న రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు క్లబ్ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని రైస్‌మిల్లర్స్ భవనంలో నిర్వహించే శిబిరంలో ప్రమాదవశాత్తు కాళ్లు కోల్పోయిన వారికి కృత్రిమ పాదాలు అందజేసేందుకు నిపుణులు కొలతలు సేకరిస్తారన్నారు. కాళ్లు కోల్పోయిన సెల్:9849211113, 9848003779, 9652414848 నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రకటన చేసిన వారిలో రంగా హరినాథ్, గౌరు దయాకర్, భవానీ రాయపుడి తదితరులు ఉన్నారు.

ఘనంగా శీత్లా పండుగ

అడవిదేవులపల్లి, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని బంగారికుంటతండాలో మంగళవారం గిరిజనులు శీత్లా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శీత్ల భవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని ప్రతి ఏటా శీత్లా పండుగను జరుపుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కుర్ర కృష్ణకాంత్‌నాయక్, కుర్ర శ్రీను, కుర్ర కాంతి, స్వామి, శ్రీను, రవి, రాజు, గిరిజన మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.

ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలి



వన మహోత్సవంలో పాల్గొన్న సీఐ శ్రీనివాస్

పెద్దఅడిశర్లపల్లి, జూలై15(ఆంధ్రజ్యోతి): వనమహోత్సవంలో భాగంగా ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొని ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటి సంరక్షించాలని ఎక్సైజ్ సర్కిల్ సీఐ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలో 1500 ఈత, తాటి, కర్జూర మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. పీఏపల్లి మండలంలోని తిరుమలగిరి గ్రామంలో మంగళవారం ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సర్కిల్ సీఐ శ్రీనివాస్ పాల్గొని రైతులు, ఎక్సైజ్ సిబ్బందితో కలిసి 300 ఈత చెట్లు నాటారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రతీఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. మొక్కల పెంపకంపైనే భావితరాల మనుగడ ఆధారపడి ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆయకట్టుకు నీరిచ్చేదెప్పుడు?

(5వ పేజీ తరువాయి)

పరిధిలోని మరో 99 చెరువులను సైతం నీటితో నింపితే పరిసరాల్లో భూగర్భజలాలు వృద్ధి చెంది నాన్ ఆయకట్టులోనూ సాగుకు కొంత ఊరట దక్కుతుందని రైతులు పేర్కొంటున్నారు. సాగర్, ఏఎమ్మార్పీ ఆయకట్టులో, అదేవిధంగా బోరుబావుల కింద ఇప్పటికే నారుమళ్లు పెంచుతున్న రైతులు వర్షాలు లేక ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల కోసం ఎదురుచూస్తున్నారు. రైతుల విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తక్షణం ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు.

ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వస్తేనే

నీటివిడుదలపై ఇప్పటివరకు ఆదేశాలు రాలేదు. ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో ఆశాజనకంగానే కొనసాగుతోంది. ఎగువన ప్రాజెక్టులన్నీ నిండాయి. వచ్చిన వరద వచ్చినట్లే దిగువకు వస్తోంది. సాగర్ కాల్వలకు నీటి విడుదల చేయడానికి ముందు బోర్డు ద్వారా కేటాయింపులు జరగాల్సి ఉంది. నీటివిడుదలపై రాష్ట్రస్థాయి అధికారుల ఆదేశాల మేరకు నిర్ణయం అమలు చేస్తాం. ఇప్పటివరకు నీటి విడుదలపై ఎలాంటి ఆదేశాలు రాలేదు.

మల్లికార్జునరావు, ఎన్నెస్పీ ఎస్‌ఈ

ఏఎమ్మార్పీ నీటిని విడుదల చేయాలి

వర్షాభావ పరిస్థితుల వల్ల బోరుబావి నీరు తక్కువగా వస్తోంది. ఏఎమ్మార్పీ కింద రెండు ఎకరాల్లో వరి సాగుచేస్తున్న. సాగర్‌కు వరద భారీగా వస్తోంది. ఏఎమ్మార్పీ కాల్వకు నీరు విడుదల చేస్తే మా పంటలకు నీటి కొరత ఉండదు. ప్రభుత్వం ఏఎమ్మార్పీ కాల్వకు తక్షణం నీటిని విడుదల చేయాలి.

రావుల సైదులుగౌడ్, రైతు, గుర్రంపోడు

సినిమా గైడ్ : మిర్యాలగూడ: శ్రీనివాస : మార్గన్ / వెంకటేశ్వర: కన్నప్ప / రాఘవ: కుబేర / విట్రోస్: కుబేర, మార్గన్, దేవరకొండ : మనోజ్ : తమ్ముడు మైత్రి వెంకటేశ్వర : కన్నప్ప